

2 లో

# పేదలకు ఆర్థిక భరోసా సీఎం సహాయనిధి

- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం
- లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

ప్రజాజ్యోతి

కరీంనగర్

రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి

మంగళవారం 22 సెప్టెంబర్ 2026 www. praja jyothi news.com పేజీలు:23

# N5TG న్యూస్ వెబ్ ఛానల్ ప్రారంభించిన కేటీఆర్...



సిరిసిల్ల

**టౌన్ సెప్టెంబర్ 21 ప్రజాజ్యోతి న్యూస్:**

తెలంగాణ లోని రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రజలకు స్థానిక వార్తలను వేగంగా, నిష్పక్షపాతంగా అందించాలనే లక్ష్యంతో చీ5+ న్యూస్ వెబ్ ఛానల్ ను ఘనంగా సిరిసిల్ల ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు చేతుల మీదుగా చీ5+ న్యూస్ వెబ్ ఛానల్‌ను హైదరాబాద్ లోని ప్రారంభించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ తెలంగాణలోని ప్రజలకు స్థానిక సమాచారం, వార్తలు మరింత సులభంగా, వేగంగా చేరేలా చీ5+ న్యూస్ ముందుకు రావడం అభినందనియమని అన్నారు.

మిగతా 2 లో

# పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ పథకం ఒక వరం లాంటిది..

- రాష్ట్రప్రభుత్వంద్వారామంజూరైన23లక్షల89వేలరూపాయల గల 59 సీఎం రిలీఫ్ ఫండ్, చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసినమున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు,పట్టణ అధ్యక్షులు తూమ్ మధు,గౌరవ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు



**వేములవాడ,సెప్టెంబర్,21:ప్రజాజ్యోతి.**

సోమవారం రోజున వేములవాడ పట్టణంలో శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారం తో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు,కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద కుటుంబాలు వైద్య ఖర్చులకోసం అప్పులపాలు కాకుండా సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా కొంతమేర ఆర్థిక సహాయం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని ఖరీదైన వైద్య చికిత్సలు చేయించుకోలేని కుటుంబాలకు ప్రభుత్వం అందించే ఆర్థిక సాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ప్రజల ఆరోగ్యం,సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ఆపదలో ఉన్న కుటుంబాల కు అండగా నిలవడం లో ఈ ప్రభుత్వం బాధ్యతగా ఉందని వారన్నారు.


మిగతా 2 లో

# పేదలకు ఆర్థిక భరోసా సీఎం సహాయనిధి

**రామడుగు, సెప్టెంబర్ 21(ప్రజా జ్యోతి)**

మొదటిపేజీ తరువాయి

పేదలకు ఆర్థిక భరోసా లాంటిది సీఎం సహా నిధి అని చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. సోమవారం రామడుగు మండల కేంద్రంలోని రైతు వేలు 98 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యానికి గురై ఆస్తులు అమ్ముకొని అప్పుల పాలైన పేద వర్గాలకు ఉపశమనంగా సీఎం సహాయనిది ఉంటుందని అన్నారు. అలాగే దేశంలో ఎక్కడలేని విధంగా పథకాలను ప్రవేశపెట్టి బలహీన వర్గాలను ఆదుకుంటున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రాజమల్లు, ఎస్ఐ రాజు, ఎంపీడీవో రాజేశ్వరి,మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరివేని తిరుమల తిరుపతి, సింగిల్ విండో చైర్మన్ కోల రమేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు జవ్వాజీ హరీష్, పలు గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




# N5TG న్యూస్ వెబ్ ఛానల్ ప్రారంభించిన కేటీఆర్...

మొదటిపేజీ తరువాయి



సిరిసిల్ల ప్రాంతానికి చెందిన యువత డిజిటల్ మీడియా వేదికను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. చీ5+ న్యూస్ ప్రజలకు నమ్మకమైన సమాచారాన్ని అందిస్తూ మంచి పేరు తెచ్చుకోవాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నానని తెలిపారు. ఈ సందర్భంగా చీ5+ న్యూస్ నిర్వాహకులకు సిరిసిల్ల ప్రాంత యువతకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. చీ5+ న్యూస్ ఫౌండర్, సీఈవో అంకారపు రవి, ఛానల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎండీ ఆఫీజ్ మాట్లాడుతూ ప్రజలకు స్థానిక తాజా వార్తలను వేగవంతంగా, సులభతరంగా, నమ్మకమైన సమాచారంతో అందించడమే ప్రధాన లక్ష్యమని, భవిష్యత్తులో ప్రజలకు విశ్వసనీయమైన డిజిటల్ వార్తా వేదికగా సేవలందిస్తూ ప్రజలకు చేరువగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, మాజీ జెడ్పీటీసీ కోడి అంతయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ పథకం ఒక వరం లాంటిది..

మొదటిపేజీ తరువాయి



ఈ సందర్భంగా లబ్ధిదారుల తరపున గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వారు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నరాల శేఖర్,గౌరవ కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కుంకుమ పూజ

**రాయికల్, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి)**

రాయికల్ మండలం లోని చింతలూరు గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి వేడుకల్లో భాగంగా గ్రామ మహిళలతో కుంకుమ పూజను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పురోహితులు చెరుకు మహేశ్వర శర్మ మంత్రోచ్చారణల మధ్య మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ మమ్మల్ని చల్లగా చూడు గణపయ్య"అంటూ స్వామివారిని వేడుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బానోత్ వనిత రమేష్ మాజీ సర్పంచ్ వోరుగంటి మోహన్ రావు ఆలయ చైర్మన్ మక్కల సాయికుమార్ అనుపురం గంగాధర్ వార్డు సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# ఎంబిబిఎస్ సీటు సాధించిన అంజలికి డాక్టర్ బోగ శ్రావణి అభినందనలు

**రాయికల్, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి)**

రాయికల్ మండలం రామాజీపేట గ్రామానికి చెందిన కనికరపు రాజేశం కుమార్తె కనికరపు అంజలి ఇటీవల ఎంబిబిఎస్ లో సీటు సాధించిన సందర్భంగా బీజేపీ జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ డా. బోగ శ్రావణి ఆమె కుటుంబాన్ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అంజలిని శాలువాతో సత్కరించి, ఎంబిబిఎస్లో సీటు సాధించినందుకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అంజలి భవిష్యత్తులో వైద్య రంగంలో ఉన్నత స్థాయికి ఎదిగి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాయికల్ మండల బీజేపీ అధ్యక్షులు ఆకుల మహేష్, పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు ముత్యంరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి వట్టిమల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజలు స్వామివారికి 41 రకాల నైవేద్యాల సమర్పణ

**మల్లాపూర్: సెప్టెంబర్ 21 ప్రజాజ్యోతి**

వినాయక నవరాత్రి ఉత్సవాల్లో బాగంగా మండల కేంద్రంలో రెడ్డి సంఘాల ఆధ్వర్యంలో కుంకుమ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 50 మంది మహిళలు భక్తిశ్రద్ధలతో పూజలో పాల్గొని స్వామి వారి ఆశిస్సులు పొందారు. పూజా అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని రెడ్డి సంఘాల సభ్యులు ఘనంగా నిర్వహించారు. మండపం వద్ద ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. సాయంత్ర వేళల్లో స్వామి వారికి 41 రకాల నైవేద్యాలు సమర్పించి ఘనంగా పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పలు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



# మండప నిర్వాహకులకు భద్రతా సూచనలు, నిమజ్జనం రోజున తీసుకోవలసిన జాగ్రత్తలు తెలిపిన వేములవాడ రూరల్ ఎస్ ఐ ప్రశాంత్ రెడ్డి

- వినాయక నవరాత్రుల ను ప్రశాంతంగా భక్తి తో జరుపుకుంటున్నారు,నిమజ్జనం రోజు కూడా ప్రశాంతంగా జరుపుకోవాలి.

- శాంతి భద్రత లకు విఘాతం కలిగిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవు

**వేములవాడ,సెప్టెంబర్,21:ప్రజాజ్యోతి.**





వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బొల్లారం, హన్మాజిపేట్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను వేములవాడ రూరల్ ఎస్ ఐ ప్రశాంత్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా మండప నిర్వాహకులతో మాట్లాడి, వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా, జరుపుకుంటున్నారు అని, అదేవిదంగా నిమజ్జనం రోజు కూడా సమయపాలన పాటించి ప్రశాంతంగా నిమజ్జనం జరుపుకోవాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగేలా ప్రవర్తిస్తే చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుంది అని కేసు లు అయిన తర్వాత బాధపడటం కంటే చట్ట పరిధిలో ఉండటం మంచిది అని సూచించారు. ప్రతీ గ్రామం లో గతం లో వినాయక నిమజ్జనం సందర్భంగా న్యూసెన్స్ చేసిన వారిని మరియు ఇప్పుడు కూడా కొంత మందిని గుర్తించాం అని వారి పై నిఘా పెట్టటం జరిగింది అని అట్టి వారు జాగ్రత్త గా ఉండాలి అని హెచ్చరించారు.

# స్మార్ట్ రేషన్ కార్డులతో మరింత పారదర్శకంగా ప్రజలకు రేషన్ పంపిణీ..

## - మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

**వేములవాడ,సెప్టెంబర్,21:ప్రజాజ్యోతి.**

సోమవారం రోజున వేములవాడ పట్టణంలోని 11వ వార్డులో ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు గత ప్రభుత్వం 10 సంవత్సరాల పాలనలో ఒక రేషన్ కార్డు కూడా మంజూరు కాలేదు అని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గౌరవ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారం తో వేములవాడ నియోజకవర్గం లో వేములవాడ పట్టణంలో వేల మంది అర్హులైన లబ్ధిదారులకు పేదలకు రేషన్ కార్డులు అందించడం జరిగిందని రానున్న రోజుల్లో కూడా అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారునికి రేషన్ కార్డులు అందిస్తామని వారన్నారు రాష్ట్రంలోని అర్హులైన పేదలకు మరింత మెరుగైన ఆహార భద్రత కల్పించడంతో పాటు రేషన్ పంపిణీలో పారదర్శకతను పెంచే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తుందని పాత కాగితపు రేషన్ కార్డుల స్థానంలో ఆధునిక సాంకేతికతతో కూడిన స్మార్ట్ కార్డులను అందుబాటులోకి తీసుకరావడం ద్వారా ప్రజలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సులభంగా అందేలా చర్యలు చేపడుతుందని స్మార్ట్ రేషన్ కార్డుల్లో క్యూఆర్ కోడ్, హోలోగ్రామ్ వంటి భద్రతా ప్రమాణాలు ఉండటంతో నకిలీ కార్డులను అరికట్టడంతో పాటు అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే రేషన్ అందేలా వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం పటిష్టం చేసిందని రేషన్ పంపిణీ ప్రక్రియలో అక్రమాలకు



అడ్డుకట్ట వేయడంతో పాటు లబ్ధిదారుల వివరాలను డిజిటల్ విధానంలో నిర్వహించేందుకు ఈ కార్డులు ఉపయోగపడనున్నాయని, ప్రతి పేద కుటుంబానికి ఆహార భద్రత కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని,రాష్ట్రంలో ఏ ఒక్కరూ ఆకలితో ఉండకూడదనే ఉద్దేశంతో నాణ్యమైన సన్నబియ్యం, ఇతర నిత్యావసర సరుకులను పారదర్శకంగా అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మున్సిపల్ చైర్మన్ తెలిపారు,స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ప్రజలకు మరింత సులభతరంగా,వేగంగా సేవలు అందనున్నాయని వారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ వెంగళ అనిత శ్రీకాంత్ గౌడ్, కో ఆప్షన్ సభ్యులు ఫీర్ మహమ్మద్, రేషన్ డీలర్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపసర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన రసమయి

**ఇల్లంతకుంట సెప్టెంబర్ 21(ప్రజా జ్యోతి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం ఆరెపల్లి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు, ఆరెపల్లి గ్రామ ఉపసర్పంచ్ గుడికందుల భూమిరెడ్డి గత నాలుగు రోజుల క్రితం గుండెపోటుతో మరణించగా సోమవారం రోజు మానకొండూర్ మాజీ శాసనసభ్యులు రసమయి బాలకిషన్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి భూమిరెడ్డి చిత్రపటానికి పూల మాలవేసి నివాళు లర్పించి తన ప్రగాఢ సానుభూతి తెలిపి అధైర్య పడకండి మీ కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కోనరావుపేటలో ఆర్యవైశ్య సంఘం సేవా కార్యక్రమానికి అతిథుల ప్రశంసలు వెలువ

**కోనరావుపేట,సెప్టెంబర్.21 (ప్రజా జ్యోతి)**

కోనరావుపేట మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎస్సై బి రామ్మోహన్, కొనరావుపేట సింగిల్ విండో చైర్మన్ చేపూరి గంగాధర్ గుప్తా, ముఖ్య అతిథిగా హాజ రయ్యారు. ఉదయం నుండి ప్రారంభమైన ఈ అన్నదాన కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఆర్యవైశ్య సంఘం సభ్యులు స్వయంగా వడ్డిస్తూ భక్తులకు సేవలు అందించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథులు మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘం చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని, ఇలాంటి అన్నదాన కార్యక్రమాల ద్వారా సమాజంలో సేవా భావం పెరుగుతుందని కొనియాడారు. అన్నదానం వంటి పుణ్య కార్యక్రమాన్ని ప్రతి ఏటా నిర్వహిస్తామని ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ , ఎంపీడీవో,మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాసెట్టి నాగరాజు, వార్డు సభ్యులు,వైశ్య సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.






# తెలంగాణ కోసం మంత్రి పదవిని తృణప్రాయంగా వదులుకున్న నిఖార్సైన తెలంగాణ వాది... కొండా లక్ష్మణ్ బాపూజీ

## - విక్కుర్తి లక్ష్మీనారాయణ ప్రధానోపాధ్యాయుడు

**వేములవాడ,సెప్టెంబర్,21:ప్రజాజ్యోతి.**





భారత స్వాతంత్ర్య పోరాటంలో, ముల్కీ ఉద్యమంలో, నిరంకుశ నిజాం వ్యతిరేక పోరాటంలో, తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమాలలో కీలక పాత్ర పోషించిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 14వ, వర్ధంతి సందర్భంగా ప్రాథమిక పాఠశాల అర్బన్ కాలనీ వేములవాడలో బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ " జీవితాంతం తెలంగాణ సమస్యలపై పోరాటం చేసిన తెలంగాణ పక్షపాతి దివంగత కొండ లక్ష్మణ్ బాపూజీ అని, బాపూజీ 1938లో పౌరహక్కుల ఉద్యమ సత్యాగ్రహంలో పాల్గొని పుత్లీ బౌలీలో అరెస్టయ్యారని, 1940లో న్యాయవాద వృత్తి చేసేటప్పుడు బాపూజీ నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేసే వారి తరపున వాదించి కేసులను గెలిపించేవారని, 1942 క్విట్ ఇండియా, వందేమాతరం ఉద్యమాలలో పాల్గొన్నారని, 1940లో ఆంధ్ర మహాసభలో చేరి ఖద్దరు వస్త్రాల, ప్రచారం అమ్మకం చేపట్టారని, 1942 క్విట్ ఇండియా ఉద్యమ కాలంలో ఆబిడ్స్ పోస్ట్ ఆఫీస్ పై, కోఠిలో ఉన్న బ్రిటిష్ రెసిడెన్సి పై జాతీయ జెండా ఎగరవేసి సంచలనం సృష్టించారని, హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ పై, పౌర హక్కులపై తీవ్ర నిర్బంధం కొనసాగుతున్న రోజుల్లో తాను అధ్యక్షనిగా 'సిటిజెన్ ప్రొటెక్షన్ కమిటీ', ఏర్పాటు చేసి ప్రజా చైతన్య కార్యక్రమాలు రూపొందించారని, బాపూజీ తొలి, మలితరం తెలంగాణ ఉద్యమాల్లో ముందుండి నడిపించారని, కాసు బ్రహ్మానంద రెడ్డి మంత్రివర్గంలో క్యాబినెట్ లో చిన్న తరహా, కుటీర పరిశ్రమలు, ఎక్సైజ్ శాఖ మంత్రిగా పనిచేస్తూ 1969లో ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో పదవికి రాజీనామా చేశారని, తెలంగాణ నినాదం ఎత్తుకున్న వారందరికీ అండగా నిలిచారని, 96 సంవత్సరాల వయసులో కూడా ఎముకలు కొరికే చలిని లెక్క చేయకుండా ఢిల్లీలోని జంతర్ మంతర్ లో తెలంగాణ కోసం దీక్ష చేయడం ఆయన పోరాట స్ఫూర్తికి నిదర్శనమని, తెలంగాణ అంతటా బస్సు యాత్ర చేపట్టి, చార్మినార్ నుంచి అమరవీరుల స్తూపం వరకు పాదయాత్ర నిర్వహించారని, 1958లో సచివాలయం సమీపంలో హుస్సేన్ సాగర్ తీరాన (ప్రస్తుత నెక్లెస్ రోడ్డు లో) భూమి కొని 'జలదృశ్యం', నిర్మించకున్నాడని, తెలంగాణ రాష్ట్ర సమితి కూడా బాపూజీ నివాసం 'జలదృశ్యం'లోనే పురుడుపోసుకుందని, బాపూజీ 97 సంవత్సరాల వయసులో 2012, సెప్టెంబరు 21న హైదరాబాదులో మరణించాడని, రాష్ట్రంలో ఏర్పాటుచేసిన ఉద్యానవన విశ్వవిద్యాలయం కు శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం గా పేరు పెట్టడం జరిగిందని, తన ఆస్తులను, జీవితాన్ని ధారపోసిన కొండంత వ్యక్తిత్వం, నిబద్ధత కలిగిన రాజకీయ ఆదర్శనేతగా బాపూజీ గుర్తింపు పొందారని, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చివరి శ్వాస వరకు చిత్తశుద్ధితో కృషిచేసి మూడు తరాల ఉద్యమ వారిధిగా నిలిచిన ఆదర్శనేత కొండా లక్ష్మణ్ బాపూజీ" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, కంకెల్కార్ మోహన్, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల, పులి శారద మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# చొప్పదండిలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి నివాళులర్పించిన పట్టణ పద్మశాలి కుల సంక్షేమ సంఘం

**చొప్పదండి, సెప్టెంబరు 21 (ప్రజా జ్యోతి):**



చొప్పదండి పట్టణ పద్మశాలి కుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడు దండె రాజయ్య ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి కార్యక్రమాన్ని స్థానిక నేతన్న విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి కుల సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ తొలితరం ఉద్యమానికి సారథిగా నిలిచి రాష్ట్ర సాధన కోసం పోరాడిన యోధుడని, స్వరాష్ట్ర సాధన కోసం మంత్రి పదవిని సైతం త్యాగం చేసిన నిబద్ధత గల రాజకీయవేత్త అని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. బాపూజీ ఆశయాలను కొనసాగిస్తూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ ఐక్యంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు అనుమల్ల సత్యనారాయణ, పద్మశాలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఒల్లాల క్రిష్ణహరి, యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మహేషుని మల్లేశం, పద్మశాలి యువజన సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి గుండేటి వెంకటరమణ, ముఖ్య సలహాదారులు మంచికట్ల మల్లేశ్, చేనేత సహకార సంఘం అధ్యక్షుడు బూర్ల రాజేశం, నాయకులు ఎన్నం మునిందర్, మంచికట్ల విఠల్, జక్కని మల్లేశం,చెట్టిపెల్లి శ్రీనివాస్, ఒల్లాల నగేష్, దండె లింగన్న, ఎలిగేటి శ్రీనివాస్, ఒల్లాల జగన్, కొక్కుల ఇస్తారి, దూస రమేష్, అడిగొప్పుల రాజేశం, దేవసాని మల్లేశం, మరంపెల్లి నాగభూషణం, దండె రవీందర్, తౌటు హరికృష్ణ, కొక్కుల దేవయ్య, పెంటి భూమయ్య, స్వర్గం వెంకటనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



# గణనాథులను దర్శించుకున్న సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

**మంథని, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి):**

వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ సోమవారం మంథని మండలం పుట్టపాక, చల్లపల్లి, మహబూబ్‌పల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన పలు గణనాథులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాథుని ఆశీస్సులతో ఆయా గ్రామాల ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పుట్టపాక సర్పంచ్ కన్నూరి రాజబాబు, నగరంపల్లి సర్పంచ్ నాతరి లతా శ్రీనివాస్, వార్డు సభ్యులు కొత్త మౌనిక, ప్రవీణ్, చాట్లపల్లి మధు, కన్నూరి సుదర్శన్, కాంగ్రెస్ నాయకులు సదానందం, శీలం ప్రభాకర్, కొత్త సతీష్, కొత్త రవీందర్, ఇసంపల్లి చంద్ర మూర్తి, పుట్టపాక గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఏటీఎంలు కొల్లగొడుతుంటే.. పోలీసుల పెట్రోలింగ్ ఎక్కడ?

## - రాత్రి నిఘా, పెట్రోలింగ్ తీరుపై ప్రశ్నల వర్షం





**కరీంనగర్ క్రైం, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి):**

అర్ధరాత్రి దాటిన తర్వాత స్కార్పియోలో వచ్చిన దుండగులు దుర్షెడ్, తిమ్మాపూర్ ప్రాంతాల్లోని రెండు ఎస్బీఐ ఏటీఎంలను గ్యాస్ కట్టర్‌తో ధ్వంసం చేసి నగదు ఎత్తుకెళ్లిన ఘటన కరీంనగర్‌లో కలకలం రేపింది. ఒకే రాత్రి.. రెండు ఏటీఎంలు.. ఒకే తరహాలో దోపిడీ జరగడం పోలీసుల రాత్రి నిఘా, పెట్రోలింగ్ తీరుపై ప్రశ్నలు రేకెత్తిస్తోంది.ఏటీఎం వద్ద వాహనం నిలిపి, గ్యాస్ కట్టర్‌తో యంత్రాన్ని ధ్వంసం చేసి నగదు తీసుకెళ్లేందుకు దుండగులకు కొంత సమయం పట్టే అవకాశం ఉన్నప్పటికీ.. ఈ కదలికలు పెట్రోలింగ్ సిబ్బంది దృష్టికి ఎందుకు రాలేదన్నదే ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది. రాత్రి గస్తీ నిర్వహిస్తున్న సిబ్బంది అనుమానాస్పద వాహనాలను, వ్యక్తుల కదలికలను గుర్తించే విధానం ఎలా ఉంది? కీలక ప్రాంతాల్లో నిఘా, పెట్రోలింగ్ సక్రమంగా జరుగుతున్నాయా? అన్నదానిపై సమీక్ష అవసరమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

### రెక్కీ చేశారా.. నిఘా లోపమే కలిసొచ్చిందా?

దుండగులు ముందుగానే ఏటీఎంలను రెక్కీ చేసి వచ్చారా? లేక రాత్రి నిఘాలో ఉన్న లోపాలను గుర్తించి దోపిడీకి పాల్పడ్డారా? అన్న కోణాల్లో దర్యాప్తు సాగాల్సి ఉంది. రెండు చోట్లా ఒకే తరహాలో దోపిడీ జరగడంతో నిందితుల కదలికలు, స్కార్పియో వాహనం ప్రయాణ మార్గం, సీసీ కెమెరాల ఫుటేజీ కీలకంగా మారాయి.

### పెట్రోలింగ్ లోపాలపైనా దృష్టి...

ఒకవైపు రాత్రి పెట్రోలింగ్ కొనసాగుతోందని పోలీస్ శాఖ చెబుతున్నప్పటికీ.. మరోవైపు దుండగులు ఏటీఎం వద్ద వాహనం నిలిపి, గ్యాస్ కట్టర్‌తో యంత్రాన్ని ధ్వంసం చేసి నగదు తీసుకెళ్లడం విస్మయానికి గురిచేస్తోంది. దీంతో ఈ ఘటనలో నిందితులను పట్టుకోవడంతో పాటు.. దుండగుల కదలికలను ముందుగానే గుర్తించడంలో ఎక్కడైనా లోపం జరిగిందా? పెట్రోలింగ్ వ్యవస్థలో మార్పులు, మరింత అప్రమత్తత అవసరమా? అన్న అంశాలను ఉన్నతాధికారులు సమీక్షించాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# ఆవునూర్‌లో గణేష్ విగ్రహాన్ని దర్శించుకున్న ధార్మిక సెల్ మండల కన్వీనర్

**ముస్తాబాద్: సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి):**

మండలంలోని ఆవునూర్ గ్రామంలో బండ్ ఆఫ్ బ్రదర్స్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణేష్ విగ్రహాన్ని ముస్తాబాద్ మండల ధార్మిక సెల్ కన్వీనర్ ధీటి సత్తయ్య సోమవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల అధ్యక్షులు సౌల్ల క్రాంతికుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ధీటి సత్తయ్య మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. యువత ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉత్సవాలు ఆధ్యాత్మికతతో పాటు సామాజిక ఐక్యతకు దోహదపడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆవునూర్ సర్పంచ్ నక్కదాసరి రవీందర్, ఉప సర్పంచ్ నక్కల రాజు, శక్తి కేంద్రం ఇన్‌చార్జి కటకం మహేష్, కాసరపు రవి, శ్రీకాంత్, శశి, గంగాడి బుచ్చిరెడ్డి, మంత్రి అవినాష్, సారగొండ వెంకన్న, నక్కల శ్రీనివాస్ రెడ్డి, సోషల్ మీడియా మండల కో-కన్వీనర్ ఉమ్మనవేణి ధను, యూత్ సభ్యులు హరీష్ తదితరులు పాల్గొన్నారు.



# వినాయక మండపాల్లో డీజేలకు అనుమతి లేదు

## - రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే

**వేములవాడ,సెప్టెంబర్,21:ప్రజాజ్యోతి.**

వేములవాడ పట్టణం, మండల పరిధిలోని వినాయక మండపాల నిర్వాహకులు డీజేలు ఏర్పాటు చేయవద్దని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే హెచ్చరించారు.ఇటీవల డీజేల నుంచి వచ్చే అధిక శబ్దం కారణంగా గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కొన్ని సందర్భాల్లో ప్రాణనష్టం కూడా జరిగినట్లు ఎస్పీ తెలిపారు. అధిక శబ్దంతో వృద్ధులు, చిన్నారులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉందన్నారు.పండుగలు ప్రజల జీవితాల్లో సంతోషాన్ని నింపాలే తప్ప విషాదాన్ని తీసుకురాకూడదని ఆయన పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యం, శాంతిభద్రతలను దృష్టిలో ఉంచుకుని వినాయక మండపాల్లో డీజేలకు అనుమతి లేదని స్పష్టం చేశారు.వినాయక ఉత్సవాల నిర్వాహకులు పోలీసుల సూచనలు, నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఎస్పీ మహేష్ బి. గీతే సూచించారు.




# ట్రేవిస్ పరికరాన్ని ప్రారంభించిన సర్పంచ్

**గంగాధర సెప్టెంబర్ 21: (ప్రజా జ్యోతి):**

గంగాధర మండలం కొండయ్య పల్లి గ్రామంలోనిపశువుల చికిత్స మరియు వివిధ సేవల కోసం ఉపయోగించే ట్రేవిస్ పరికరాన్ని సర్పంచ్ మల్యాల తిరుపతి (వినయ్ సాగర్) చెరువు కట్ట వద్ద కొత్తగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పశు వైద్య సిబ్బంది మరియు పాడి రైతులు హాజరయ్యారు.



# ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

**చొప్పదండి, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి):**

మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన చొప్పదండి మండలం కాట్నపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి, ఉపాధ్యాయురాలు రజిత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు సునీతలను మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, సింగిల్ విండో చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి పాఠశాలలో ఘనంగా సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ విద్యా రంగానికి ఉపాధ్యాయులు అందిస్తున్న సేవలు అమూల్యమైనవని, సమాజ నిర్మాణంలో వారి పాత్ర అత్యంత కీలకమైనదని అన్నారు.కేవలం పాఠ్యాంశాలను బోధించడమే కాకుండా విద్యార్థులలో నైతిక విలువలనుపెంపొందిస్తూ,వారిని బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులను అభినందించారు. సమాజంలో గురువు స్థానం ఎల్లప్పుడూఅత్యున్నతమైనదని చెప్పారు. కాట్నపల్లి పాఠశాలలో సేవలు అందిస్తు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికవడం చాలా గర్వంగా ఉంది అని అన్నారు. కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ గన్ను శ్రీనివాస్ రెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్ లు గుర్రం రాజేందర్ రెడ్డి,పిట్టల వెంకటేష్,మాజీ ఎంపీటీసీలు గాజంగి రాములు, కట్టెకోల లక్ష్మణ్, సింగిల్ విండో కార్యదర్శి కళ్లెం తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బుధవారం రోజున వినాయక నిమజ్జనం సందర్భంగా చెరువు కట్ట పైన జరిగే నిమర్జనం ఏర్పాట్లను

**- కమిషనర్ లోకేష్ తో కలిసి పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు**

**వేములవాడ,సెప్టెంబర్,21: ప్ర జాజ్యోతి**

వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం రోజున జరిగే వినాయక నిమర్జనానికి మున్సిపల్ ఆధ్వర్యంలో గణపతులను నిమర్జనం చేసుకునే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా నిమజ్జన ప్రదేశాల వద్ద అవసరమైన మౌలిక వసతులు, విద్యుత్ దీపాల ఏర్పాటు, బారికేడింగ్,పారిశుద్ధ్య పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని పట్టణ ప్రజలు యూత్ సభ్యులు కూడా ప్రశాంత వాతావరణంలో భక్తి శ్రద్ధలతో వినాయక నిమర్జనాన్ని శాంతి యుతంగా జరుపుకోవాలని ప్రజలకు కూడా ఏమైనా ఇబ్బంది ఉంటే మా దృష్టికి గాని అధికారుల దృష్టికి గాని తీసుకరావాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నరాల శేఖర్, కౌన్సిలర్ కొండ రాజశేఖర్,మేనేజర్ సంపత్ రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ సుకుమార్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణిలో దరఖాస్తుల స్వీకరణ

**మంథని, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి):**

మంథని మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశం మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. తహసిల్దార్ ఆరిపోద్దిన్, ఎంపీడీవో శ్రీజా రెడ్డి ఆధ్వర్యంలో దరఖాస్తులు స్వీకరించారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం 4 దరఖాస్తులు, రెవెన్యూ సంబంధిత సమస్యల పరిష్కారం కోసం 5 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖలు చెందిన 19 మంది అధికారులు పాల్గొన్నారు.



# తెలంగాణ జాతిపిత పద్మశాలి ముద్దుబిడ్డ

**స్వాతంత్ర సమరయోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి.....**

**ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో సోమవారం రోజు కొండ లక్ష్మణ్ బాపూజీ 14వ వర్ధంతి సందర్భంగా ఎల్లారెడ్డిపేట పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది..ఇట్టి కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు వనం రమేష్ గారు, ఉపాధ్యక్షులు గాజుల దేవదాస్ గారు సంయుక్త కార్యదర్శి శ్రీరామ్ సుదర్శన్ గారు యువజన సంఘం అధ్యక్షులు దోమల భాస్కర్ గారు నాయకులు వనం ఎల్లయ్య గారు ఆడెపు గంగారం గారు గోస్కే దేవదాస్ గారు సిద్ధిరాములు లక్ష్మీనారాయణ గారు పాల్గొన్నారు..





# గంజాయి మత్తు పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు....

**కిరాణా బేకరీ షాపులో పోలీసుల తనిఖీలు...**

**ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి)**

ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి బొప్పాపూర్ కిరణా షాప్ లో గొల్లపల్లి బస్టాండ్ ఆవరణలో బేకరీలో దుకాణాల్లో పోలీసు డాగ్ స్క్వాడ్లతో సోమవారం తనిఖీలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు తనిఖీలు చేపట్టినట్టు పోలీసులు తెలిపారు .దుకాణాల్లో గంజాయి మత్తు పదార్థాలు క్రయవిక్రయాలు జరుగుతున్నాయని తనిఖీలు చేపట్టినవని పోలీసులు తెలిపారు.



# ఎల్లారెడ్డిపేట లో భారీ క్రేన్ తో గణపతులకు నిమజనానికి ప్రత్యేక ఏర్పాట్లు....

**సర్పంచ్ ఎలగందుల నరసింహులు**

**ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి)**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో గిద్ద చెరువు వద్ద భారీ గణపతులను నిమజ్జనం చేయడానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భారీ క్రేన్ ను ఏర్పాటు చేసినట్లు గ్రామ సర్పంచి ఎలగందుల నరసింహులు తెలిపారు.



# శివంగాలపల్లిలో అంగన్వాడి మేనేజ్మెంట్ కమిటీ ఏర్పాటు

## -స్వచ్ఛతపై అవగాహన

**కోనరావుపేట,సెప్టెంబర్.21 (ప్రజాజ్యోతి)**

కోనరావుపేట మండలంలోని శివంగలపల్లి అంగన్ వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సూపర్ వైజర్ గంగాలక్ష్మి మాట్లాడుతూ అంగన్ వాడీ మేనేజ్ మెంట్ కమిటీ (ఆవీజ) ని ఏర్పాటు చేశామని ఈ కమిటీ ద్వారా గ్రామ అభివృద్ధిలో, అంగన్ వాడీ బలోపేతంలో కీలక పాత్ర పోషించాలని కోరారు.ముఖ్యంగా పిల్లల పోషణ, ఆరోగ్యం, అవగాహన కల్పించడం, విరుగుబాటు, చేయి కడుక్కోవడం వంటి ప్రాథమిక విషయాల గురించి తల్లులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంబటి చైతన్య శేఖర్, వార్డు మెంబర్లు ఇ. తిరుపతి, బి. శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి మజిత్ సయ్యద్, ప్రధానోపాధ్యాయురాలు కవిత, అంగన్ వాడీ టీచర్ రేణుక, ఎస్ హెచ్ జి విఒ స్వప్న, సిఎ రాజేశ్వరి, మరియు తల్లిదండ్రులు, పిల్లలు పాల్గొన్నారు.



# పౌష్టికాహారంతోనే చిన్నారుల సంపూర్ణ ఎదుగుదల

- బాలనగర్అంగన్వాడిసెంటర్,లో9వమాసపోషణకార్యక్రమానికిముఖ్యఅతిథిగాహాజరైన

- మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు





**వేములవాడ,సెప్టెంబర్,21:ప్రజాజ్యోతి.**

వేములవాడ పట్టణంలోని 15వ బాల్‌నగర్ అంగన్వాడీ కేంద్రంలో 9వ మాస పోషణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ముఖ్యఅతిథిగా హాజరై చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని పరిశీలించారు,ఈ సందర్భంగా చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు,చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం సక్రమంగా, నిర్ణీత సమయంలో అందేలా అంగన్వాడీ కేంద్రాల ద్వారా పర్యవేక్షణ జరగాల్సిన అవసరం ఉందన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహార పదార్థాలు సకాలంలో అందుతున్నాయా లేదా అనే విషయాలను తెలుసుకోవడంతో పాటు, పోషకాహారంపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం పోషణ కార్యక్రమాలను నిర్వహిస్తోందని తెలిపారు.చిన్నారులకు సమతుల్యమైన, పౌష్టికాహారాన్ని అందించడం ద్వారా వారి శారీరక, మానసిక ఎదుగుదలకు దోహదపడుతుందని అన్నారు. గర్భిణీలు, బాలింతలు కూడా పౌష్టికాహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీడీపీఓ , అంగన్వాడీ టీచర్, ఆశా వర్కర్, మున్సిపల్ వార్డు ఆఫీసర్, అంగన్వాడీ సిబ్బంది, బాలింతలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ పాలకవర్గ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో మొట్ట మొదటిసారిగా ఏర్పాటు చేసిన గణనాథుని వద్ద ఘనంగా అన్నదాన కార్యక్రమం

- మున్సిపల్ పాలకవర్గం ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ

- యువతలో సేవాభావం పెంపొందితేనే సమాజ వికాసం: పుల్కం రాజు

- పండుగలు సామాజిక సేవకు వేదికలుగా నిలవాలి: - మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

**వేములవాడ,వేములవాడ,21:ప్రజాజ్యోతి.**

గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో మున్సిపల్ పాలకవర్గం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు పాల్గొని,స్వయంగా భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. ఉత్సవాల సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, పాలకవర్గ సభ్యులు, అధికారులు, స్థానిక ప్రముఖులు సమిష్టిగా ఈ సేవా కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ... గణపతి నవరాత్రి ఉత్సవాలను నిష్టతో, భక్తిశ్రద్ధలతో జరుపుకోవడమే కాకుండా, ప్రతిరోజూ ఇలాంటి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో పుణ్యప్రదమైన కార్యమని వ్యాఖ్యానించారు. పట్టణంలో యువత అత్యంత ఉత్సాహంగా ముందుకు వచ్చి ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు విరివిగా సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం ఎంతో అభినందనీయమని ఆయన కొనియాడారు. మన సంస్కృతిలో పండుగలు కేవలం పూజలు, ఆధ్యాత్మికతకు మాత్రమే పరిమితం కాకూడదని, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతను గుర్తించి సేవా కార్యక్రమాలకు వేదికలుగా మలుచుకోవాలని ఆకాంక్షించారు. నేటి యువతలో సేవాభావం మరింతగా పెంపొందితే సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని,



కష్టాల్లో ఉన్నవారికి చేయూతనందించే గుణం అలవడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. పండుగల ద్వారా లభించే ఐక్యత, సోదరభావం సమాజ వికాసానికి తోడ్పడతాయని తెలిపారు. నవరాత్రి ఉత్సవాల వేళ పట్టణ ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో వేడుకలను జరుపుకోవాలని, స్వామివారి కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని కోరుకున్నారు. మున్సిపల్ పాలకవర్గం ఆధ్వర్యంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ మరిన్ని ప్రజా



ఉపయోగకరమైన, సేవా దృక్పథంతో కూడిన కార్యక్రమాలను మున్ముందు కూడా విస్తృతంగా నిర్వహిస్తామని ఈ సందర్భంగా చైర్మన్ పుల్కం రాజు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్,కౌన్సిలర్లు,నాయకులు ప్రతాప రామకృష్ణ,వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, పాత్రికేయ మిత్రులు, మున్సిపల్ అధికారులు, సిబ్బందితో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# జిల్లా పరిషత్ హై స్కూల్ కు 50 వేల విలువైన స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ.... సర్పంచ్ ఎలగందుల నరసింహులు....

**ఎల్లారెడ్డిపేట్ సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి)**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన పేరెంట్స్ మీటింగ్ ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఎలగందున నరసింహులు హాజరయ్యారు ఈ సందర్భంగా విద్యార్థుల కోసం 50 వేల రూపాయల విలువైన స్పోర్ట్స్ కిట్లను పాఠశాలకు అందజేశారు ఈ సందర్భంగా ఎలగందుల నరసింహులు మాట్లాడుతూ విద్యార్థులు ఎప్పుడు శారీరక మానసికంగా ఉల్లాసంగా ఉండాలని సెల్ఫోన్ పట్టుకొని సమావేశాన్ని వృథా చేయవద్దని చదువుకొని క్రీడలపై దృష్టి సాధించాలని సూచించారు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు విద్యుత్ తో పాటు క్రీడలపై మంచి అవకాశాలు కల్పించారు అవసరం అన్నారు.



# కాల్వ శ్రీరాంపూర్ మండల పరిషత్ లో. ప్రజావాణి

- ఎంపీడీవో. సురేందర్ కుమార్.

**కాల్వ శ్రీరాంపూర్ సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి)**

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని .మండల పరిషత్ కార్యాలయంలో. మండల అభివృద్ధి అధికారి సురేందర్ కుమార్ ఆధ్వర్యంలో. ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం రోజున నిర్వహించారు. వివిధ సమస్యలపై రెండు దరఖాస్తులు వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ డాక్టర్ రాపల్లి రాముడు తో పాటు .వివిధ శాఖలకు చెందిన 17 మంది అధికారులు హాజరైనట్లు ఆయన పేర్కొన్నారు.



# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

- ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి:**

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ,అదనపు కలెక్టర్ శ్రీరాములు తో కలిసి కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.రామగుండం మండలం గోదావరిఖని సిక్కు వాడకు చెందిన మేదరి లలిత తన కూతురు మేదరి సౌజన్య తన పేరు మీద ఉన్న ఇల్లును రిజిస్ట్రేషన్ చేసుకొని తమ బాగోగులు చూసుకోకుండా ఇంటి నుంచి వెళ్లిపోవాలని వేధింపులకు గురి చేస్తున్నారని, దరఖాస్తు చేసుకోగా ఆర్డిఓ పెద్దపల్లి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.పెద్దపల్లి మండలం గుర్రంపల్లి గ్రామానికి చెందిన పైడిపండ్ల తిరుపతమ్మ గృహ జ్యోతి పథకంలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సబ్సిడీ అమలు కోసం దరఖాస్తు చేసుకోగా ఎంపీడీవో పెద్దపల్లి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.కమాన్ పూర్ మండలానికి చెందిన చాట్ల అనూష తాము నిరుపేద కుటుంబానికి చెందిన వారమని తమకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు తీసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. మంథని మండలం బిట్టుపల్లి గ్రామానికి చెందిన జె.కృష్ణయ్య గ్రామ శివారులోని సర్వేనెంబర్ 56 లో గల భూమి సాదా బైనామా అమలు గురించి కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ మంథనికి రాస్తూ విచారణ చేసి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# డీజే వద్దు బాజానే ముద్దు ఏసీపీ గజ్జి కృష్ణ

**పెద్దపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి:**

వినాయక నిమజ్జన వేడుకలను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు పెద్దపల్లి రూరల్ పోలీసులు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 23న రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల్లో గణపతి నిమజ్జనం నిర్వహించాలని అధికారులు సూచించారు. ఈ మేరకు సోమవారం రంగంపల్లి సాయిరాం ఫంక్షన్ హాల్‌లో వివిధ గ్రామాల గణపతి మండపాల నిర్వాహకులతో రూరల్ పోలీసులు సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఏసీపీ గజ్జి కృష్ణ, తహసీల్దార్ రాజయ్య, సీఐ ప్రవీణ్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏసీపీ గజ్జి కృష్ణ మాట్లాడుతూ డీజే వద్దు. బాజానే ముద్దు అంటూ నిమజ్జన వేడుకల్లో శబ్ద కాలుష్యానికి దూరంగా ఉండాలని సూచించారు. 23న మధ్యాహ్నం నుంచే గణపతులను నిమజ్జనానికి తరలించాలని, నిర్వాహకులు పోలీసుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ఠ భద్రతా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. మహిళల పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సీఐ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ, 23వ తేదీన అన్ని మండపాల నిర్వాహకులు సమన్వయంతో గణపతులను నిమజ్జనానికి తరలించాలని సూచించారు. పోలీసుల సూచనలు, నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటిస్తూ సహకరించాలని కోరారు. తహసీల్దార్ రాజయ్య మాట్లాడుతూ, డీజేలకు ఎలాంటి అనుమతి ఇవ్వడం లేదని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తూ ప్రశాంత వాతావరణంలో నిమజ్జన వేడుకలను నిర్వహించాలని సూచించారు. రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు, గణపతి మండపాల నిర్వాహకులు పోలీసు, రెవెన్యూ అధికారులకు సహకరించి నిమజ్జన వేడుకలను విజయవంతంగా, ప్రశాంతంగా నిర్వహించాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రూరల్ ఎస్సై నాయిని మధుకర్, ఎస్సై శ్వేత, వివిధ గ్రామాల సర్పంచులు, వివిధ గ్రామాల వినాయక మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



# మాజీ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి వర్కుటి మదన్‌రావు మృతి

- మోలుగూరి సదయ్య సంతాపం.. భౌతికదేహంపై కాంగ్రెస్ కండువాతో నివాళి

**ఇల్లందకుంట సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి):**

కనగర్తి గ్రామానికి చెందిన మాజీ కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి వర్కుటి మదన్‌రావు అనారోగ్యంతో సెప్టెంబర్ 20న వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో మృతి చెందారు.వర్కుటి మదన్‌రావు గతంలో దేశ రక్షణ రంగానికి చెందిన ఆర్మీ, రైల్వే శాఖల్లో సేవలందించారు. ఉద్యోగ విరమణ అనంతరం కొంతకాలం కమ్యూనిస్ట్ పార్టీలో పనిచేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ పట్ల ఆకర్షితులై కార్యకర్తగా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ పార్టీ అభివృద్ధికి తనదైన శైలిలో సేవలందించారు.మదన్‌రావు మృతి పట్ల కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మోలుగూరి సదయ్య తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మదన్‌రావు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, ఆయన భౌతికదేహంపై కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఘనంగా నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి మహమ్మద్ సజ్జు, రామంచ రాజు, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి అకినపల్లి వెంకటేష్, మట్ట రాజు, అరవింద్‌రెడ్డి తదితరులు పాల్గొని మదన్‌రావు మృతికి సంతాపం తెలిపారు



# తీరొక్క ప్రసాదాలతో మట్టి గణపతికి అనంతమైన పూజలు

## - ఒక్కో ఇంటి నుంచి ఒక్కో నైవేద్యం- ఐక్యత చాటిన పెద్దమ్మనగర్ భక్తులు

## - గణపతి వద్ద అన్నప్రసాదం కుంకుమ పూజ కార్యక్రమం

**పెద్దపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి**

ఒక్కో ఇంటి నుంచి ఒక్కో ప్రసాదం.. అందరి మనసుల్లో ఒక్కటే భక్తి భావం.. తీరొక్క రకాల నైవేద్యాలతో లంబోదరుడికి భక్తులు సమర్పించిన కానుక పెద్దమ్మనగర్‌లో ఆధ్యాత్మిక వైభవాన్ని చాటింది. గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పెద్దపల్లి పట్టణంలోని 17వ వార్డు పెద్దమ్మనగర్ మట్టి గణపతి వద్ద భక్తులు భక్తిశ్రద్ధలతో రకరకాల ప్రసాదాలను సిద్ధం చేసి విఘ్నేశ్వరుడికి నైవేద్యంగా సమర్పించారు. ఒక్కో ఇంటి నుంచి ఒక్కో రకమైన తీపి పదార్థం, పిండి వంటకం, పండ్లు తీసుకొచ్చి గణనాథుడి సన్నిధిలో అందంగా అలంకరించారు. వివిధ రకాల ప్రసాదాలతో కొలువుదీరిన నైవేద్య దృశ్యం భక్తులను ఆకట్టుకుంది. భక్తి, ఐక్యత, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలిచిన ఈ సమర్పణలో ప్రజలంతా కుటుంబ సభ్యుల్లా కలిసి పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నూటొక్క నైవేద్యాల మధ్య కొలువుదీరిన గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తమ కుటుంబాలకు సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సకల శుభాలు ప్రసాదించాలని భక్తులు ప్రార్థించారు. గణనాథుడి సన్నిధిలో నైవేద్యాల సమర్పణతో



అంతా భక్తిమయంగా మారింది. ఈ సందర్భంగా గణపతికి ప్రత్యేక పూజలు, కుంకుమ పూజ నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఉత్సవాల్లో భాగంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో చిన్నారులు, పెద్దలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని లంబోదరుడిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా గణపతి వద్ద అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పెద్దమ్మనగర్ మహిళలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మంటపం అభివృద్ధి, ఆలయ నిర్మాణ అనుమతికై ఎమ్మెల్యేకు వినతి

**చొప్పదండి ,సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి):**

చొప్పదండి పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపం అభివృద్ధికి, వెంకటేశ్వర ఆలయ నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు 18 కుల సంఘాలు వినతి పత్రం అందజేశాయి. కళ్యాణమండపం చిన్నగా ఉండడంతో ప్రస్తుతం శుభకార్యాలు జరగడం లేదని తెలిపారు. మంటపం ఆవరణలో వెంకటేశ్వర ఆలయ నిర్మాణానికి అనుమతి ఇస్తే మంటపం నిర్వహణ, ఆలయంలో పూజా కార్యక్రమాలు తామే చూసుకుంటామని కుల సంఘాల బాధ్యులు స్పష్టం చేశారు. తమ సొంత ఖర్చులతోనే ఆలయ నిర్మాణం చేపడతామని, నిత్య పూజ కార్యక్రమాలు నిర్వహిస్తామని బాధ్యులు పేర్కొన్నారు.



# మీ సేవా 15వ వార్షికోత్సవ వేడుకలకు భారీగా తరలిరావాలి

## - 23న ఆర్టీసీ కళాభవన్‌లో వేడుకలు.. ముఖ్య అతిథిగా మంత్రి శ్రీధర్‌బాబు

## - మీ సేవా మిత్రులకు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాస్ పిలుపు

**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి:**

తెలంగాణ మీ సేవా వ్యవస్థ 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించనున్న 15వ వార్షికోత్సవ వేడుకలకు మీ సేవా మిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని తెలంగాణ మీ సేవా ఫెడరేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ‘తెలంగాణ మీ సేవా 15 ఇయర్స్ ఆఫ్ ట్రస్ట్, సర్వీస్ అండ్ సక్సెస్’ పేరుతో ఈ నెల 23న హైదరాబాద్‌లోని ఆర్టీసీ కళాభవన్‌లో వార్షికోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి జరిగే ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ముఖ్య అతిథిగా హాజరవుతారని చెప్పారు. టీజీటీఎస్ చైర్మన్ మన్నె సతీష్‌కుమార్ గౌరవ అతిథిగా పాల్గొంటారని, తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, మీ సేవా కమిషనర్ టీ. రవి కిరణ్ తదితరులు కార్యక్రమానికి హాజరవుతారని శ్రీనివాస్ తెలిపారు. గత 15 సంవత్సరాలుగా మీ సేవా కేంద్రాలు ప్రజలకు వివిధ ప్రభుత్వ సేవలను అందించడంలో కీలకపాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ఇప్పటివరకు మీ సేవా వ్యవస్థ ద్వారా సుమారు రూ.1,800 కోట్ల మేర లావాదేవీలు జరిగినట్లు తెలిపారు. ఈ ఏడాది సుమారు 2 కోట్ల లావాదేవీలు నమోదయ్యాయని, ప్రజల్లో మీ సేవా కేంద్రాలకు ఆదరణ రోజురోజుకూ పెరుగుతోందని పేర్కొన్నారు. ప్రజలకు మరింత వేగవంతమైన, మెరుగైన సేవలు అందించడంతో పాటు మీ సేవా వ్యవస్థను మరింత విస్తరించి దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు తెలంగాణ మీ సేవా ఫెడరేషన్ కృషి చేస్తోందని శ్రీనివాస్ తెలిపారు. మీ సేవా కేంద్రాల అభివృద్ధిపై ప్రభుత్వం కూడా ప్రత్యేక దృష్టి సారిస్తోందని చెప్పారు. 15వ వార్షికోత్సవ వేడుకల్లో మీ సేవా వ్యవస్థ 15 ఏళ్ల ప్రస్థానం, సాధించిన పురోగతి, ప్రజలకు అందించిన సేవలను సమీక్షించడంతో పాటు భవిష్యత్‌లో సేవలను మరింత మెరుగుపరిచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించనున్నట్లు వెల్లడించారు. పెద్దపల్లి జిల్లాకు చెందిన మీ సేవా మిత్రులు, కేంద్రాల నిర్వాహకులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో హైదరాబాద్‌కు తరలివచ్చి ఈ




వేడుకలను విజయవంతం చేయాలని శ్రీనివాస్ కోరారు.



# అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం

**చొప్పదండి, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి):**

చొప్పదండి పట్టణం రాంనగర్ అంగన్వాడీ కేంద్రంలో సోమవారం జాతీయ పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. వక్తలు మాట్లాడుతూ పోషణ ప్రాముఖ్యత గురించి వివరించారు. బిడ్డకు రెండు సంవత్సరాలు వచ్చే వరకు తల్లిపాలు ఇవ్వాలని సూచించారు. పిల్లలు, తల్లులు ఎక్కువగా ఆకుకూరలు తీసుకోవాలని, మూడు సంవత్సరాల పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపాలని చెప్పారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సుధారాణి, 14వ వార్డ్ కౌన్సిలర్ పెరుమాండ్ల మానస గంగయ్య, హెచ్‌ఎం సునీత, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న వైన్ షాపులపై చర్యలు తీసుకోవాలి

- బోయిని తిరుపతి సిపిఐ తిమ్మాపూర్ మండల కార్యదర్శి

**తిమ్మాపూర్,సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి) :-**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ టు నల్లగొండ రూట్ లో రోడ్డుకు ఆనుకొని ఉన్నటువంటి రెండు వైన్స్ షాపులకు పార్కింగ్ స్థలాలు లేక రోడ్లపైనే బండ్లు విచ్చలవిడిగా పార్కు చేస్తూ మద్యం విక్రయాలు జరుగుతున్నాయి సాయంత్రం వేళ అయితే ఫ్యామిలీల తో వెళ్లేటువంటి వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తుంది నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నటువంటి వైన్ షాపులపై చర్యలు తీసుకోవాలని తిమ్మాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో జరిగినటువంటి ప్రజావాణిలో ఎంపీడీవో మల్హోత్ర అలాగే ఎక్సైజ్ ఎస్సై సింధుకు ఫిర్యాదు చేసారు.




# ట్రాఫిక్ నియంత్రణకు మెడికవర్ బారికేడ్లు

పెద్దపల్లి ట్రాఫిక్ పోలీసులకు

రూ.70 వేల విలువైన 10 బారికేడ్ల అందజేత

**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి:**

ట్రాఫిక్ నియంత్రణ, రహదారి భద్రత, ప్రజా రవాణాకు సహకరించే ఉద్దేశంతో కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యం రూ.70 వేల విలువైన 10 ట్రాఫిక్ బారికేడ్లను పెద్దపల్లి ట్రాఫిక్ పోలీసులకు అందజేసింది. రామగుండం కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో బారికేడ్లను పోలీసులకు అందజేశారు. ట్రాఫిక్ నియంత్రణతో పాటు ప్రమాదాల నివారణకు బారికేడ్లను వినియోగించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజల భద్రతకు, రహదారి నియంత్రణకు ఉపయోగపడే సామగ్రిని అందించడం ద్వారా పోలీసు శాఖకు సహకారం అందిస్తున్నామని ఆసుపత్రి ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో మెడికవర్ మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, అబ్దుల్ వకీల్ తదితరులు పాల్గొన్నారు.




# హామీలు నెరవేర్చకపోతే సమ్మె తప్పదు

- ఎంఈఓ ఎంపీడీవోలకు వినతి

- సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి

**కోనరావుపేట,సెప్టెంబర్.21 (ప్రజాజ్యోతి)**



మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం కోనరావుపేట మండల ఎంఈఓ, ఎంపీడీఓలకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయని, కోడిగుడ్లను, గ్యాస్ సిలిండర్లను ప్రభుత్వమే సరఫరా చేయాలని కోరారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచకపోవడంతో కార్మికులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు అందించే అల్పాహారాన్ని ప్రైవేట్ సంస్థలకు అప్పగించకుండా మధ్యాహ్న భోజన కార్మికుల చేతనే చేయించాలని డిమాండ్ చేశారు.

**ప్రధాన డిమాండ్లు**

- ప్రభుత్వం ప్రకటించిన విధంగా రూ.10 వేల వేతనం వెంటనే అమలు చేయాలి- పెండింగ్ లో ఉన్న వేతన బకాయిలను వెంటనే చెల్లించాలి
- ఉద్యోగ భద్రత కల్పించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలిసమస్యలు పరిష్కరించకపోతే జిల్లా వ్యాప్తంగా మధ్యాహ్న భోజన పథకాన్ని బంద్ చేసి నిరవధిక సమ్మెకు దిగుతామని ఎల్లారెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు బాలమణి, పి. వసంత, వెంకటలక్ష్మి, ఆర్. లక్ష్మి, నర్సవ్వ, సత్తవ్వ, రాద తదితరులు పాల్గొన్నారు.

# బ్రిడ్జి నిర్మాణం పూర్తిచేయాలని దీక్ష చేపట్టిన నాగరాజు

**ఇల్లంతకుంట సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని అనంతారం, ఇల్లంతకుంట గ్రామాల మధ్య గల బిక్కవాగు పై బ్రిడ్జి నిర్మాణ పనులు అసంపూర్తిగా చేసి యేండ్లు గడుస్తున్నా పట్టించుకునే పాలకుడే కరువయ్యారని తక్షణమే బ్రిడ్జి పనులు పూర్తిచేయాలని డిమాండ్ చేస్తూ అనంతారం గ్రామానికి చెందిన ఏ బి వి పి నాయకుడు అక్కెం నాగరాజుసోమవరం రోజు బ్రిడ్జి పై ఆమరణ నిరాహార దీక్ష చేపట్టాడు గ్రామ యువకులతో కలిసి బ్రిడ్జి పై ప్ల కార్డ్స్ ప్రదర్శన చేస్తూ నినాదాలు చేశారు. పలువురు బిజెపి నాయకులు ఆయనకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా అక్కేమ్ నాగరాజు మాట్లాడుతూ బిక్కావాగు బ్రిడ్జి పై అసంపూర్తిగా ఉన్న నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. బ్రిడ్జి పనులు చేపట్టి యేండ్ల గడుస్తున్నా ఇంకా మిగిలి ఉన్న పనులకు మోక్షం లేదన్నారు. ప్రజలకు బ్రిడ్జి పై ప్రయాణం చాలా ఇబ్బందిగా ఉందని ఏ కొంచం నిర్లక్ష్యం చేసిన ప్రాణాలు గాలిలో కలిసే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.




దీక్ష శిబిరాన్ని ఎస్ ఐ ఉపేంద్ర చారి సందర్శించి రేపటినుండి పనులు ప్రారంభం అవుతాయని దీక్ష విరమించాలని తెలిపారు ప్రభుత్వం నుండి హామీ వచ్చేంత వరకు దీక్ష కొనసాగుతుందని నాగరాజు తెలిపారు ఈ కార్యక్రమంలో అనంతారం గ్రామ యువకులు, వివిధ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# తాండ్ర అక్షిత రాణి కుటుంబానికి న్యాయం చేయాలి

- ఆర్జీ-1 జీఎం లలిత్ కుమార్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

- పెద్దపల్లి డీసీపీని కలిసిన ఎంఆర్‌పీఎస్ బృందం

**పెద్దపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి**

తాండ్ర అక్షిత రాణి కుటుంబానికి న్యాయం చేయాలని, ఆర్జీ-1 జీఎం లలిత్ కుమార్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎంఆర్‌పీఎస్ నాయకులు సోమవారం పెద్దపల్లి డీసీపీని కలిసి వినతిపత్రం అందజేశారు. జీఎంపై ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పీఎస్ నాయకులు మాట్లాడుతూ జీఎం లలిత్ కుమార్ ఎస్సీల పట్ల వివక్ష చూపుతున్నారని ఆరోపించారు. తాండ్ర అక్షిత రాణి కుటుంబానికి న్యాయం చేయడంతో పాటు సింగరేణి సంస్థ తరఫున వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని, కుటుంబానికి రూ.50 లక్షల నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లను ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని, లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. బాధిత కుటుంబానికి ఎంఆర్‌పీఎస్



అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి చెన్నూరి శ్రీనివాస్ మాదిగ, ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు అంబాల రాజేందర్ మాదిగ, పెద్దపల్లి మండల ఇన్‌చార్జి పల్లెబాపు మాదిగ, కాసిపేట రాజయ్య మాదిగ, అంబాల నరేష్ మాదిగ, పెర్క సాగర్ మాదిగ, కాసిపేట, రజిత, ఈషాక్, కిరణ్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపివి చీప్ పాలిటిక్స్..

## - నిమజ్జన ఏర్పాట్లపై రాద్ధాంతం ఏంటి

## - పవిత్ర పండుగలను రాజకీయం చేయడం తగదు

## - మేడిపల్లి సత్యం చోరువతో నీటి విడుదల

## - అనంతుల రమేశ్ - డీసీసీ అధికార ప్రతినిధి



**కొత్తపల్లి సెప్టెంబర్ 21, (ప్రజా జ్యోతి)**

వినాయక నిమజ్జన ఏర్పాట్ల విషయంలో బిజెపి పార్టీ చీప్ పాలిటిక్స్ రాజకీయాలకు తెర లేపడం సిగ్గుచేటని డిసిసి అధికార ప్రతినిధి అనంతుల రమేష్ మండిపడ్డాడు.. సోమవారం కొత్తపల్లి వెలిచాల ప్రజా కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు.. ఈ సందర్భంగా గత కొన్నేళ్లుగా కరీంనగర్ పట్టణంలో వినాయక నిమజ్జనం ఏర్పాట్లు అంగరంగ వైభవంగా సాగుతున్నాయని, తాజాగా నిమజ్జనానికి నీళ్లు వదలం లేదని బిజెపి దిగజారుడు రాజకీయాలు చేయడం సిగ్గుచేటని అన్నారు. కరీంనగర్ నగర పాలక సంస్థ మేయర్ పీఠాన్ని కైవాసం చేసుకున్న బిజెపి పండుగ ఏర్పాట్లను నిమజ్జనం చేసే విషయంలో బాధ్యత యుతంగా వ్యవహరించాల్సింది పోయి ధర్నాలకు దిగి,అనవసర అల్లర్లకు ఆజ్యం పోయడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు.. గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన ఏర్పాట్లపై ప్రభుత్వం ప్రతి ఏటా నిధుల కేటాయింపు తో పాటు ఎస్సారెస్పీ నీటి విడుదలపై చర్యలు తీసుకుంటున్న విషయం బిజెపికి తెలియంది కాదని, ప్రజల దృష్టి మరల్చేందుకు నిమజ్జనం ఏర్పాట్లను కూడా రాజకీయం చేయడం బిజెపికే చెందిందని మండిపడ్డారు.. ఎస్సారెస్పీ నీటి విడుదల విషయంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నీటిపారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి తోటి మాట్లాడి నీటి విడుదలకు కృషి చేశారని అన్నారు.. నీటి విడుదల ప్రక్రియను గమనించిన బిజెపి నాయకులు నీటి విడుదల క్రెడిట్ ను తమ ఖాతాలో వేసుకునేందుకు చీప్ పాలిటిక్స్ కు పాల్పడడం సిగ్గుచేటని అన్నారు.. పవిత్రమైన పండుగలను కూడా రాజకీయాలకు జోడించి లబ్ధి పొందాలని బిజెపి తీరును ప్రజలు గమనిస్తున్నారని ఇకనైనా చిల్లర రాజకీయాలు మానుకొని అభివృద్ధిలో భాగస్వాములు కావాలని హితవు పలికారు..

# హలో వార్డ్ మెంబెర్స్ చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ

## - వార్డు సభ్యుల సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం

## - సెప్టెంబర్ 29 ఇందిరా పార్క్ మహాధర్నా జయప్రదం చేయండి

## - వార్డు సభ్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్

**కొత్తపల్లి సెప్టెంబర్ 21, (ప్రజా జ్యోతి)**



కరీంనగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద హలో వార్డు మెంబర్స్ చలో హైదరాబాద్ సెప్టెంబర్ 29 ఇందిరా పార్క్ మహాధర్నా జయప్రదం చేయాలని కోరుతూ పోస్టర్ ఆవిష్కరణ నిర్వహించారు.ఈ సందర్భంగా వార్డు సభ్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వార్డు సభ్యులకు గౌరవ వేతనం 3000 వేలు ఇవ్వాలని , వార్డు సభ్యులకు హెల్త్ ఇన్సూరెన్స్ లు కల్పించాలని, ఎవరైనా వార్డు సభ్యులు అకాల మరణం చెందితే 10 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని, వార్డు సభ్యుల పేర్లను శిలాఫలకాలలో చేర్చాలని, వార్డు సభ్యుల సంక్షేమ నిధిని ప్రభుత్వం తక్షణమే ఏర్పాటు చేయాలని కోరుతూ ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్క వార్డు సభ్యులు హాజరై జయప్రదం చేయాలని కోరారు. వార్డు సభ్యుల హక్కుల కోసం వార్డు సభ్యుల సమస్యల పరిష్కారం లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో వార్డు సభ్యులు ఎంతో గాను అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతున్నారని కానీ ప్రభుత్వం సరైన విధంగా గుర్తించడం లేదని అన్నారు. భారతదేశంలో వివిధ రాష్ట్రాలలో గౌరవ వేతనం అమలుపరుస్తున్నారని దానిని మన రాష్ట్రంలో కూడా అమలుపరిచే విధంగా ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖ ప్రయత్నం చేయాలని తెలిపారు.గ్రామీణ ప్రాంతాలలో వార్డు సభ్యులపై సర్పంచులు పెత్తనం చెలాయిస్తున్నారని ఎక్కడైనా పంచాయతీరాజ్ జిల్లా అధికారులకు మండల స్థాయి అధికారులకు దృష్టికి వస్తే చర్యలు తీసుకునే విధంగా జీవోను ప్రభుత్వం ఇవ్వాలని వార్డు సభ్యులపై దాడులు చేయకుండా నియంత్రించేందుకు ప్రత్యేక చట్టం తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుముల నవీన్ కుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల సాంబయ్య గౌడ్, కరీంనగర్ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు కామెర తిరుమల, సిరిసిల్ల జిల్లా అధ్యక్షురాలు గంగాధర గంగజమున, జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఆకుల శ్రీదేవి, రాష్ట్ర గౌరవ సలహాదారు గడప కోటేష్ కుమార్, జగిత్యాల నిజామాబాద్ ఇంచార్జ్ రాష్ట్ర అధికార ప్రతినిధి పబ్బ మహేష్ గౌడ్, రాష్ట్ర గౌరవ సలహాదారు ఈర్లపల్లి రామచందర్, జగిత్యాల జిల్లా వార్డు సభ్యుల సంఘం నాయకులు రొండి ప్రశాంత్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్‌కు దూరంగా.. పరిశుభ్రతకు దగ్గరగా ఉండాలి

**సుల్తానాబాద్, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి) :**

స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా సుల్తానాబాద్ మండలం ఐతరాజుపల్లి గ్రామంలో సోమవారం ప్రజలకు పారిశుధ్యంపై అవగాహన కల్పించారు. స్వచ్ఛ భారత్ మిషన్ జిల్లా సమన్వయకర్త సిరిపురం రాఘవులు గ్రామ ప్రజలకు తడి, పొడి చెత్తతోపాటు శానిటరీ, ప్రత్యేక వ్యర్థాలను వేర్వేరుగా సేకరించి పారవేయాల్సిన విధానాన్ని వివరించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని సూచించారు.వినాయక మండపాల వద్ద ప్లాస్టిక్ ప్లేట్లకు బదులుగా స్టీల్ ప్లేట్లను వినియోగించాలని కోరారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనారోగ్య సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, పర్యావరణ పరిరక్షణతోపాటు ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచితే వ్యాధులను నివారించవచ్చని తెలిపారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దీకొండ భూమేష్ కుమార్, కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, ఉపసర్పంచ్ దాసరి మధుసూదన్‌రెడ్డి, వార్డు సభ్యులు పున్నం సాయికుమార్, గుడాల మారుతి, న్యాతరి అరవింద్, ఎర్రం రమణారెడ్డి, ఓర్గుల రాజయ్య, దాసరి రమ్య, పున్నం రజిత, కొత్తూరి నవతాదేవి, ఈర్ల నిర్మలతోపాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# గణనాథుని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

**పెద్దపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి**

పెద్దపల్లి మండలంలోని పెద్దకల్వల గ్రామంలో శ్రీకృష్ణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని మాజీ ఎమ్మెల్యే శ్రీ దాసరి మనోహర్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు దాసరి మనోహర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి గ్రామ ప్రజలకు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోల్ రాజు, ఉప సర్పంచ్ శంకర్, సలేంద్ర రాములు, పెగడ రమేష్, అంజన్న, పర్వా సురేష్, సాయి, సిలారపు రాములు, కల్వల శ్రీనివాస్, సతీష్, గడ్డం శంకర్, బత్తుల శంకర్, కరెంగుల శ్రీనివాస్, పరిస రాకేష్, పి. రమేష్ తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# వేములవాడలో సెప్టెంబర్ 26 నుండి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు

## - కబడ్డీ టోర్నమెంట్ జరిగే కాలేజీ గ్రౌండ్ లో ఏర్పాట్లను పరిశీలించిన చైర్మన్ పుల్కమ్ రాజు

**వేములవాడ,సెప్టెంబర్,21:ప్రజాజ్యోతి.**

వేములవాడ పట్టణం లో మునిసిపల్ చైర్మన్,కౌన్సిలర్ లు, రాజన్న సిరిసిల్ల జిల్లాకబడ్డీ కమిటీ సభ్యులు సోమవారం రోజున 26వ తేదీ రోజునుండి





29తేది రోజు వరకు జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడలు అడుట కొరకు వేములవాడ పట్టణం లోని గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ గ్రౌండ్ ను పరిశీలించారు....జిల్లా కబడ్డీ టీం సభ్యులను మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు పరిచయం చేసుకొని వారు మాట్లాడుతూ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతోపాటు గ్రామీణ ప్రాంతాల్లోని యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీయడమే లక్ష్యంగా రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ ను వేములవాడలో నిర్వహిస్తున్నామని క్రీడాకారులకు అవసరమైన సౌకర్యాలు మైదానం లైటింగ్ ఏర్పాట్లపై ఈరోజు అన్ని పరిశీలించడం జరిగిందని వారన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి టోర్నమెంట్లో మన జిల్లా నుండి పాల్గొనే టీం సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు... క్రీడాకారులు అద్భుతమైన ప్రతిభను కనబరిచి విజయం సాధించాలని ప్రతి మ్యాచ్ లో ఆత్మవిశ్వాసంతో ఆడి క్రీడా స్ఫూర్తితో విజేతలుగా నిలబడాలి అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నరాల శేఖర్, కౌన్సిలర్లు, జిల్లా కబడ్డీ కమిటీ సభ్యులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# కవితక్క ముఖ్యమంత్రి అయ్యేవరకు శ్రమిస్తాం

## - సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ మజీద్...

**సిరిసిల్ల టౌన్ సెప్టెంబర్ 21 ప్రజాజ్యోతి న్యూస్:**

పాంచ జన్య పథకాలతో రాష్ట్రాన్ని, బడుగు, బలహీన వర్గాలను అభివృద్ధి పరిచే లక్ష్యంగా కల్వకుంట్ల కవిత ప్రజాసేవలోకి నిత్యం ఉద్యమిస్తున్నందున కవితక్క ముఖ్యమంత్రి అయ్యేవరకు శ్రమిస్తామని సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ మజీద్ అన్నారు. సిరిసిల్ల నియోజకవర్గం లోని వీర్నపల్లి మండల కేంద్రంలో సోమవారం నియోజకవర్గ మహిళా ఇన్చార్జ్ కదిరే రేణుక, మండల నాయకురాలు పోతారం పద్మ, మండల నాయకులు బండి శ్రీహరి, యువ నాయకుడు జావిద్ ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల నుండి 50 మంది టీఆర్ఎస్ లో చేరారు. టీఆర్ఎస్ లో చేరడానికి వచ్చిన కార్యకర్తలను సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ మజీద్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మజీద్ మాట్లాడుతూ కవితక్క ప్రవేశపెట్టిన పాంచ జన్య పథకాలు తమకు బాగా నచ్చాయని అందుకోసమే తాము స్వచ్ఛందంగా కవితక్కను ముఖ్యమంత్రి చేయాలని ఉద్దేశంతో పార్టీలో జాయిన్ కావడం జరిగిందని మహిళలు చెప్పడం సంతోషకరమన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రజల సంక్షేమం కోసం టీఆర్ఎస్ పార్టీ చీఫ్ కవితక్క అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా మహిళలు, యువకులు కవితక్కకు బ్రహ్మరథం పట్టడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మజీద్ మాట్లాడుతూ తెలంగాణ రక్షణ సేన పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవితక్క ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమించడం జరుగుతుందని, కవితక్క ప్రతిపాదిస్తున్న పాంచజన్య పథకాలు, ఉచిత విద్య, ఉచిత వైద్యం, రైతు సంక్షేమం, ఉపాధి అవకాశాలు, సామాజిక న్యాయం వంటి ప్రజా సంక్షేమ విధానాలకు ఆకర్షితులై స్వచ్ఛందంగా ప్రజలు ముందుకు రావడం జరుగుతుందన్నారు. మహిళలు పార్టీలో చేరడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పాంచజన్య సూత్రాలను ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి తీసుకెళ్ళి, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో రాజకీయాల్లోకి రావాలన్నారు. ఉచిత విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయం, సామాజిక న్యాయం, సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా తెలంగాణ రక్షణ సేన పార్టీని బలోపేతం చేయాలని మజీద్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోనేటి పర్శయ్య, బొమ్మన వేణి



పరిసరాములు, పోతారం మహేష్, సల్మాల ముత్తవ్వ, నీరటి సుమలత, క్యారం సుకన్య, గంగాధరి కృప, పద్మ, సుమలత, గంగవ్వ, దేవవ్వ, సుకన్య, రాజవ్వ, దేవవ్వ, సుమలత, శివ రాజవ్వ, సత్తవ్వ, శకుంతల, రజిత, జ్యోతి, పూర్ణ, లక్ష్మి, లత, ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

# పిడికిలి గుర్తుకు బదులుగా అశోక చక్రాన్ని ఏర్పాటు చేయాలి

## - ప్రజావాణిలో బిజెపి ఎస్సీ మోర్చా వినతి పత్రం

**చొప్పదండి, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి):**

చొప్పదండి మున్సిపాలిటీలో డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం సుందరీకరణలో భాగంగా ఏర్పాటు చేస్తున్న నిర్మాణంలో భారత రాజ్యాంగ గ్రంథం, నాలుగు సింహాల జాతీయ చిహ్నంతో పాటు మరో గుర్తుగా పిడికిలి గుర్తును ఏర్పాటు చేస్తున్నారని, దాని స్థానంలో అశోకచక్రాన్ని ఏర్పాటు చేయాలని మండల బీజేపీ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కొత్తూరు అశోక్ ప్రజావాణి(కలెక్టరేట్)లో వినతిపత్రం అందజేశారు. ఆయన వెంట పట్టణ బీజేపీ అధ్యక్షుడు చిల్లా శ్రవణ్ కుమార్, జిల్లా కౌన్సిల్ సభ్యులు గుండేటి శివ శంకర్, ఓబీసీ మోర్చా తిరుపతి ఉన్నారు.

# ఖరీఫ్2026 ధాన్యం కొనుగోళ్లకు పకడ్బందీ ఏర్పాట్లు

- కొనుగోలు కేంద్రాల్లో గన్నీ బ్యాగులు, పరికరాలు సిద్ధంగా ఉంచాలి
- ఎఫ్ఏక్యూ నాణ్యత ప్రమాణాలపై రైతులకు అవగాహన కల్పించాలి
- ధాన్యం నిల్వకు స్థలాలను ముందుగానే గుర్తించాలి - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి**

ఖరీఫ్2026 సీజన్‌లో ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ బి. శ్రీరాములుతో కలిసి సంబంధిత అధికారులతో ధాన్యం కొనుగోళ్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ ధాన్యం దిగుబడి, కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం పరిమాణంపై సమగ్ర అంచనాలు సిద్ధం చేయాలని సూచించారు. మండలాల వారీగా పంట కోతల షెడ్యూల్‌కు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, కేంద్రాలు ప్రారంభించే నాటికి రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. ఎఫ్ఏక్యూ నాణ్యత ప్రమాణాలపై రైతులకు ముందుగానే విస్తృత అవగాహన కల్పించాలని, వ్యవసాయ, పౌరసరఫరాల శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ధాన్యం నిల్వకు అవసరమైన స్థలాలను



ముందుగానే గుర్తించి, నిల్వ సమస్యలు తలెత్తకుండా ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో గన్నీ బ్యాగులు, ధాన్యం శుభ్రపరిచే యంత్రాలు, తూకం యంత్రాలు, తేమ శాతం కొలిచే పరికరాలు అందుబాటులో ఉండేలా చూడాలని, వాటి పనితీరును క్షేత్రస్థాయిలో ముందుగానే పరిశీలించాలని ఆదేశించారు. కేంద్రాల ఇన్‌చార్జ్‌లకు కొనుగోలు ప్రక్రియ, నాణ్యత ప్రమాణాలు, పరికరాల వినియోగంపై శిక్షణ ఇవ్వాలని తెలిపారు.

# మొలంగూర్ రామ్ సేన వినాయకుని మండపం వద్ద కుంకుమ పూజ

**శంకరపట్నం:సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి)**

శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలోని ఎనిమిదో వార్డ్ పరిధిలోని రామ్ సేన గ్రూప్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయకుడి మండపం వద్ద మహిళల ఆధ్వర్యంలో కుంకుమ పూజ కార్యక్రమాన్ని సోమవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కుంకుమ పూజలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. మహిళల భక్తి, పూజా కార్యక్రమాలతో కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. నిర్వాహకులు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. సాయంత్రం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించి, నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# గణేష్ నిమజ్జనం ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించాలి

- అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా మండప నిర్వాహకులు చర్యలు తీసుకోవాలి..
- ముత్తారం పోలీస్ ఎస్ఐ రవికుమార్..

**ముత్తారం సెప్టెంబర్,21 (ప్రజా జ్యోతి)**

మండలంలో రాబోయే గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని పురస్కరించుకొని ముత్తారం పోలీసుల ఆధ్వర్యంలో గణేష్ మండప నిర్వాహకులతో ఎస్సై రవికుమార్ సమావేశం నిర్వహించి నిమజ్జన సమయంలో పాటించాల్సిన సూచనలు చేశారు. సమావేశంలో గణేష్ నిమజ్జన ఊరేగింపు సందర్భంగా పాటించాల్సిన భద్రతా చర్యలు, ట్రాఫిక్ నిర్వహణ, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన ముఖ్యమైన సూచనలను మండప నిర్వాహకులకు వివరించారు నిమజ్జన ఊరేగింపు సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పోలీసుల సూచనలు పాటించాలని, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చూడాలని, ప్రజలకు ఇబ్బం దులు కలగకుండా క్రమశిక్షణతో వ్యవహరించాలని సూచిం చడం జరిగింది. గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, సురక్షితంగా మరియు సామరస్యపూర్వక వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసు శాఖకు పూర్తి సహకారం అందించాలని మండప నిర్వా హకులకు తెలిపారు పోలీసు వారి చట్టపురమైన చర్యలు పాటిం చకుండా అల్లర్లు గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# కోనరావుపేట సింగిల్ విండో పీఠం చేపూరి గంగాధర్ కైవసం

**కోనరావుపేట,సెప్టెంబర్.21 (ప్రజాజ్యోతి)**

రైతు సంక్షేమమే తమ ధ్యేయమని నూతనంగా బాధ్యతలు చేపట్టిన కోనరావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సింగిల్ విండో) చైర్మన్ చేపూరి గంగాధర్ గుప్తా స్పష్టం చేశారు. సోమవారం మండల కేంద్రంలోని సహకార సంఘ కార్యాలయంలో కొత్త పాలకవర్గం ఘనంగా బాధ్యతలు స్వీకరించింది. 12 మంది డైరెక్టర్లతో నూతన కమిటీని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయగా, చైర్మన్ గా చేపూరి గంగాధర్ గుప్తా తో పాటు 12 మంది డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ గంగాధర్ గుప్తా ,మాట్లాడుతూ రైతులకు మెరుగైన, నాణ్యమైన సేవలు అందిస్తామని హామీ ఇచ్చారు. వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో కోనరావుపేట సహకార సంఘాన్ని మరింత బలోపేతం చేసి రైతులకు అన్ని విధాలా అండగా నిలుస్తామన్నారు. ఇందుకు పాలకవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. అనంతరం నూతన చైర్మన్ గంగాధర్ ,ను మరియు డైరెక్టర్లను



,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ ఫిరోజ్ పాషా, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం సీఈఓ కేశవులు చైర్మన్, డైరెక్టర్లకు బాధ్యతలను అధికారికంగా అప్పగించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, మార్కెట్ డైరెక్టర్లు, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అనారోగ్యంతో వృద్ధ భిక్షుకుడు మృతి

**ఇల్లందకుంట, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి):**

జమ్మికుంట పట్టణానికి చెందిన సుమారు 70 ఏళ్ల పుల్ల మంకయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. మంకయ్య కొంతకాలంగా జమ్మికుంటలో భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కొన్ని రోజుల క్రితం ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం ఎదుట అనారోగ్యంతో పడి ఉండటాన్ని ఆలయ సిబ్బంది గుర్తించారు. వెంటనే 108 అంబులెన్స్ ద్వారా మంకయ్యను ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ ఈ నెల 20న సాయంత్రం సుమారు 7:30 గంటలకు మృతి చెందినట్లు సమాచారం. ఈ ఘటనపై ఇల్లందకుంట ఎస్ఐ క్రాంతి కుమార్ ఆదేశాల మేరకు హెడ్ కానిస్టేబుల్ ఎం. శ్రీనివాస్ మృతుడి కుటుంబ సభ్యుల నుంచి ఫిర్యాదు స్వీకరించి ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అనంతరం దర్యాప్తు చేపట్టారు. వృద్ధాప్యం, అనారోగ్యంతో ఆరోగ్య పరిస్థితి క్షీణించడంతో మంకయ్య మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.



# గొల్లపల్లి ప్రాథమిక పాఠశాలలో దుస్తుల పంపిణీ

**ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 21(ప్రజా జ్యోతి)**

ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో సోమవారం రోజు ప్రభుత్వం అందించే ఉచిత దుస్తులను గ్రామ సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ మరియు మండల విద్యాధికారి కృష్ణ హరి విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు దేవేంద్ర ఉపాధ్యాయులు రామచంద్రం విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎయిర్‌పోర్ట్‌కు బాపూజీ పేరు పెట్టాలి

## - ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదె గుణసాగర్ డిమాండ్

**వీణవంక, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి)**

ఎనుమాములలో నిర్మిస్తున్న విమానాశ్రయానికి తెలంగాణ ఉద్యమ యోధుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టాలని ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదె గుణసాగర్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.తెలంగాణ ప్రజల హక్కులు, ఆత్మగౌరవం కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలు చిరస్మరణీయమని గుణసాగర్ పేర్కొన్నారు. నిజాం వ్యతిరేక పోరాటం నుంచి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం వరకు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆయన నిరంతరం పోరాడారని తెలిపారు.చారిత్రక, సాంస్కృతిక ప్రాధాన్యం కలిగిన వరంగల్ ప్రాంతంలో నిర్మిస్తున్న విమానాశ్రయానికి బాపూజీ పేరు పెట్టడం ద్వారా ఆయన సేవలను భవిష్యత్ తరాలకు పరిచయం చేసినట్లవుతుందని అన్నారు. విమానాశ్రయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ పేరుతో స్మారక ప్రదేశాన్ని ఏర్పాటు చేసి, ఆయన జీవిత చరిత్ర, ప్రజా ఉద్యమాల్లో చేసిన సేవలను ప్రతిబింబించే సమాచారాన్ని ప్రయాణికులు, యువత, విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని సూచించారు.ఎనుమాముల విమానాశ్రయానికి "కొండా లక్ష్మణ్ బాపూజీ అంతర్జాతీయ విమానాశ్రయం"గా నామకరణం చేయాలని గాదె గుణసాగర్ డిమాండ్ చేశారు. తెలంగాణ కోసం త్యాగాలు చేసిన మహనీయుల



సేవలకు తగిన గౌరవం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని ఆయన పేర్కొన్నారు.

# అంగరంగ వైభవంగా సామూహిక కంకుమార్చన అన్న ప్రసాద వితరణ

**తిమ్మాపూర్,సెప్టెంబర్ 21(ప్రజాజ్యోతి):-**

కరీంనగర్ జిల్లా 8వ డివిజన్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ సముదాయ ప్రాంగణంలో శ్రీ వినాయక నవరాత్రి ఉత్సవాలు శ్రీ పంచముఖ హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా , కన్నుల పండువగా అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వినాయక మండపం వద్ద భక్తిశ్రద్ధలతో చేపట్టిన సామూహిక కుంకుమార్చన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని విశేష పూజలు నిర్వహించారు. అలాగే ఉత్సవాల్లో భాగంగా సోమవారం నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికిభక్తులు భారీ ఎత్తున తరలి వచ్చారు. భక్తులందరూ భక్తిభావంతో స్వామివారి తీర్థప్రసాదాలను, అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో శ్రీ పంచముఖ హనుమాన్ యూత్ సభ్యులు ప్రత్యేక చొరవ చూపారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ప్రతిరోజూ వేద పండితులు తిరునగిరి వెంకటాద్రి స్వామి,తిరునగిరి హర్షవర్ధన్ స్వామిల ఆధ్వర్యంలో గణనాథునికి విశిష్ట ప్రత్యేక పూజలు , అర్చనలు నిర్వహిస్తున్నారు . వినాయక ఉత్సవాల్లో కాలనీవాసులు, భక్తులు ఉత్సాహంగాపాలుపంచుకుంటూ గణనాథుని కృపకు పాత్రులవుతున్నారు.ఉత్సవాల నిర్వహణకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ శ్రీ పంచముఖ హనుమాన్ యూత్ నిర్వాహక కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.ప్రశాంత్, సంతోష్ కుమార్, సాయికుమార్, అక్షయ్ కుమార్, కొత్తూరి శ్రీనివాస్, చిందం మనోహర్, పెండ్యాల నాగరాజు, పెండ్యాల సాయి , చిందం సాయి, తిరుపతి,ఐతం గణేష్,ఐతం నందన్, కృష్ణ , స్వానిక్ కుమార్ , ప్రీతం, వరాల సాయి వంశీ,రామ్ చరణ్ , సాయి హర్షిత్,రేణి, మాధవ్,రేవంత్, మనోహర్ , విద్యాధరన్ , వెంకటేష్, సాయి లికిత్,రాజీవ్ పటేల్ లతో పాటు శ్రీ పంచముఖ హనుమాన్ దేవాలయ కమిటీ అధ్యక్షులు చిందం నరసయ్య,



బాధ్యులు సల్ల రాజయ్య, గడప శేఖర్,సిరిపురం శ్రీనివాస్,ఐతం వెంకన్న,సల్ల మల్లేశం,రాజిరెడ్డి, సుధాకర్ రెడ్డి, మృత్యుంజయం , సిద్దయ్య ,నర్సింగం, ముత్యం రెడ్డి,నూనె మధుసూదన్ , చిందం మల్లయ్య , నారాయణ,బూట్ల కరుణాకర్, రాజేందర్,శంకర్ శర్మ,ఐతం మహేష్, చిందం సంపత్, స్వామి,కొట్టాల శ్రీనివాస్,మోగిలి, తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనానికి పటిష్టమైన ముందస్తు చర్యలు..

- నిమజ్జన వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలి..
- అధికారులందరూ భక్తులకు సరైన సౌకర్యాలు కల్పించాలి..
- రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ చింతకుంట విజయరమణ రావు





**పెద్దపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి**

గణేష్ నవరాత్రుల సందర్భంగా పెద్దపల్లి పట్టణంలోని ఎల్లమ్మ గుండమ్మ చెరువు కట్ట వద్ద ముందస్తుగా చేపట్టిన వినాయక నిమజ్జన ఏర్పాట్లను రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ చింతకుంట విజయరమణ రావు మున్సిపల్ చైర్మన్, కమిషనర్, పోలీస్ అధికారులతో కలిసి సోమవారం పరిశీలించారు. అనంతరం పట్టణంలోని పలు వినాయక మండపాలను స్థానిక నాయకులతో కలిసి సందర్శించి గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా విజయరమణ రావు మాట్లాడుతూ గణేష్ నవరాత్రుల సందర్భంగా వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని భక్తులు శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని, అధికారులు భక్తులకు అందుబాటులో ఉండాలని సూచించారు. నిమజ్జన వేడుకలను ఘనంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, అధికారులు, పోలీస్ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో సమీక్ష సమావేశం

**చొప్పదండి, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి):**

చొప్పదండి మున్సిపల్ కార్యాలయంలో వినాయక నిమజ్జనం ఏర్పాట్లపై సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. చైర్ పర్సన్ వడ్లూరి సరిత, కమిషనర్ నాగరాజు,ఎస్సై నరేష్ రెడ్డి మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలో నిమజ్జనం నిర్వహించాలని కోరారు. సమావేశంలో వైస్ చైర్పర్సన్ పెరుమాండ్ల మానస, కౌన్సిలర్లు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



# రైతు సేవకే అంకితం బాధ్యతలు చేపట్టిన నూతన పాలకవర్గం

## - అధ్యక్షులుగా బొమ్మన భాస్కరరావు

**కోనరావుపేట,సెప్టెంబర్.21 (ప్రజాజ్యోతి)**



రైతు సంక్షేమమే తమ ధ్యేయమని నూతనంగా బాధ్యతలు చేపట్టినకోనరావుపేట మండలం కొలనూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సింగిల్ విండో) చైర్మన్ బొమ్మెన భాస్కర రావు, అన్నారు.సోమవారం మండలలోని కొలనూర్ సహ కార సంఘ కార్యా లయంలో కొత్త పాలకవర్గం ఘనంగా బాధ్యతలు స్వీకరించింది. 12 మంది డైరెక్టర్లతో నూతన కమిటీని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయగా, చైర్మన్ గా బొమ్మెన భాస్కరరావు,తో పాటు 12 మంది డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా అధ్యక్షులు భాస్కర్ రావు,మాట్లాడుతూ. రైతులకు మెరుగైన, నాణ్యమైన సేవలు అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే, ఆది శ్రీనివాస్, సహకారంతో కొలనూర్ సహకార సంఘాన్ని మరింత బలోపేతం చేసి రైతులకు అన్ని విధాలా అండగా నిలుస్తామన్నారు. ఇందుకు పాలకవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. అనంతరం సీఈఓ చైర్మన్, డైరెక్టర్లకు బాధ్యతలను అప్పగించారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# బిల్లులు చెల్లిస్తారా.. ఆత్మహత్య చేసుకోమంటారా...?

## - ప్రజావాణిలో అధికారులు నిలదీసిన మాజీ సర్పంచ్...

## - రామడుగు మాజీ సర్పంచ్ పంజాల ప్రమీల జగన్మోహన్ గౌడ్.

## - గ్రామ అభివృద్ధి కోసం అప్పులపాలయం...

## - బిల్లులు అడిగితే ఎందుకు స్పందించడం లేదు...?

**రామడుగు, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి)**




బిల్లులు చెల్లిస్తారా లేక ఆత్మహత్య చేసుకోమంటారా అంటూ ప్రజావాణిలో ఓ సర్పంచ్ దంపతులు అధికారుల ముందు గోడు వెల్లబోసుకున్నారు. రాముడు మండల కేంద్రానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ పంజాల ప్రమీల జగన్మోహన్ గౌడ్ గ్రామ అభివృద్ధి కోసం 40 లక్షల అప్పులు తెచ్చి అభివృద్ధి పనులు చేస్తే ఏండ్లు గడుస్తున్న బిల్లులు చెల్లించడం లేదంటూ సోమవారం ప్రజావాణిలో అధికారులను నిలదీశారు. బిల్లులు చెల్లించకపోతే ఆత్మహత్య చేసుకోమంటారా అని మండల ప్రత్యేక అధికారి అనిల్ ప్రకాష్ కు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి కోసం 40 లక్షల రూపాయలను అప్పులు తీసుకువచ్చి గ్రామ అభివృద్ధి కోసం పాటుపడితే ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం బిల్లులు ఎందుకు చెల్లించడం లేదంటూ మండల ప్రత్యేక అధికారి అనిల్ ప్రకాష్ కుమార్ కు మొర పెట్టుకున్నారు. గతంలో కూడా ప్రజావాణిలో ఫిర్యాదు చేసినప్పటికీ బిల్లులు చెల్లించడంలో అధికారుల అలసత్వం స్పష్టంగా కనబడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిల్లులు వెంటనే చెల్లిస్తారా లేకపోతే ఆత్మహత్య చేసుకోమంటారా అని అధికారులను ప్రశ్నించారు. ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేసి ఎంపీడీవో కార్యాలయానికి తాళం వేస్తామని హెచ్చరించారు. వారం రోజుల లోపు తమ బిల్లులు చెల్లించనట్లయితే కార్యాలయానికి తాళం వేసి పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు.

# మెగా యూత్ కు జిల్లా స్థాయి పర్యావరణ పరిరక్షణ అవార్డు

**కోనరావుపేట,సెప్టెంబర్.21 (ప్రజాజ్యోతి)**



ప్రకృతిని ప్రేమిద్దాం, పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అన్న నినాదంతో గత 15 సంవత్సరాలుగా పర్యావరణ హిత గణేష్ ఉత్సవాలు నిర్వహిస్తున్న కోనరావుపేట మండలం నిజామా బాద్ గ్రామానికి చెందిన "మెగా యూత్" కమిటీకి అరుదైన గౌరవం దక్కింది.ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీఓపీ) విగ్రహాలకు దూరంగా ఉంటూ, పర్యావరణానికి హాని కలగకుండా మట్టి వినాయక విగ్రహాలనే ప్రతిష్టించి పూజలు నిర్వహిస్తూ విశేష అవగాహన కల్పిస్తున్నందుకు గాను మెగా యూత్ కమిటీ రాజన్న సిరిసిల్ల జిల్లా స్థాయి పర్యావరణ పరిరక్షణ అవార్డు - 2026 కు ఎంపికైంది.కేంద్ర, రాష్ట్ర స్వర్ణ నంది అవార్డు గ్రహీత, నేషనల్ యూత్ ఐకాన్, ప్రకృతి పర్యావరణ ప్రేమికుడు డాక్టర్ ప్రకృతి ప్రకాష్ సౌజన్యంతో అందించే



ఈ ప్రశంసా పత్రం, అవార్డును మెగా యూత్ ప్రతినిధులు వారం రోజుల్లో జిల్లా కేంద్రంలో జిల్లా ప్రముఖుల చేతుల మీదుగా అందుకోనున్నారు.ఈ సందర్భంగా మెగా యూత్ సభ్యులు మాట్లాడుతూ ఈ గుర్తింపు తమ బాధ్యతను మరింత పెంచిందన్నారు. రాబోయే రోజుల్లో గ్రామ ప్రజలందరినీ భాగస్వాములను చేస్తూ పర్యావరణ పరిరక్షణ కోసం మరిన్ని చైతన్య కార్యక్రమాలు చేపడతామని హర్షం వ్యక్తం చేశారు.గ్రామానికి మంచి పేరు తెచ్చిన మెగా యూత్ సభ్యులను గ్రామ ప్రజలు, నాయకులు, పెద్దలు అభినందించారు. అనంతరం గత 15 ఏళ్లుగా మట్టి వినాయకుడిని ప్రతిష్టించి పూజిస్తున్న మెగా యూత్ జిల్లాలో గుర్తింపు పొంది అవార్డు వచ్చినందుకు ఎన్నారై బీఆర్ఎస్ నేత సింగం ప్రసాద్ ప్రశంసిస్తూ యూత్ సభ్యులను సన్మానించారు.

# కబడ్డీలో సత్తా చాటిన ఎస్‌జీఎఫ్ అండర్19 క్రీడాకారులు

- ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాలుర కబడ్డీ టోర్నమెంట్‌కమ్‌సెలక్షన్స్ విజయవంతం

- సాన్వి కాలేజ్ చైర్మన్ ఎర్రం శెట్టి మునీందర్

**కొత్తపల్లి సెప్టెంబర్ 21, (ప్రజా జ్యోతి)**

ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని ఎస్‌జీఎఫ్ అండర్19 జూనియర్ కళాశాలల బాలుర కబడ్డీ టోర్నమెంట్‌కమ్‌సెలక్షన్స్ ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని వివిధ జూనియర్ కళాశాలలకు చెందిన క్రీడాకారులు పోటీల్లో పాల్గొని ప్రతిభను కనబరిచారు. ఈ సందర్భంగా ఎస్‌జీఎఫ్ అండర్19 జూనియర్ కళాశాలల సెక్రటరీ శ్రీ ఎల్. బన్సీలాల్ మాట్లాడుతూ, విద్యార్థుల సమగ్ర అభివృద్ధిలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, జట్టు స్ఫూర్తి పెంపొందుతాయని తెలిపారు. ముఖ్యంగా కబడ్డీ క్రీడ శారీరక దారుఢ్యంతో పాటు సమయస్ఫూర్తి, ధైర్యం, పట్టుదల, జట్టు సమన్వయాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యతనిస్తూ, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ సెలక్షన్స్‌లో క్రీడాకారుల ప్రతిభ, ఆటతీరు, ప్రదర్శన ఆధారంగా రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్ అండర్19



జట్టుకు క్రీడాకారులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారులు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

**క్రీడాకారులకు ఎర్రం శెట్టి మునీందర్ ప్రోత్సాహం**

కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా హాజరైన శాన్వి జూనియర్ కళాశాల చైర్మన్ శ్రీ ఎర్రం శెట్టి మునీందర్ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ, విద్యార్థులలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడంలో ఇటువంటి టోర్నమెంట్లు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.

# వై వై ఎస్ బి జి ఆర్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ మండపంలో దీపారాధన పూజలు

**వేములవాడ,సెప్టెంబర్,21: ప్ర జాజ్యోతి.**

వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా వేములవాడ పట్టణం లోని వై వై ఎస్ బి జి ఆర్ యూ త్ ఆధ్వర్యంలో గణేష్ మండ పం లో సోమవారం సాయంత్రం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక దీపారాధన పూజా కార్యక్రమాన్ని నిర్వహిం చారు. యూత్ సభ్యులపిలుపుమేరకు భగవంతరావు నగర్‌కు చెందిన మహిళామణులుపెద్దసంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయబద్ధంగా పసుపు, కుంకుమ, కొబ్బరికాయలు సమర్పించి విఘ్నాధిపతి శ్రీ గణేశుడికి మొక్కులు చెల్లిం చుకున్నారు. అనంతరం గణనాథుని సన్ని ధిలో దీపాలను వెలిగించి సా మూహికంగా దీపారాధన నిర్వ హించారు. భక్తి గీతాలు, భజన లతో గణేష్ మండపం ఆధ్యా త్మిక వాతావరణంతో నిండిపో యింది. మహిళలు భక్తిశ్రద్ధలతో భజన లు చేస్తూ, మంగళహారతులు ఇస్తూ విఘ్నాలను తొలగించి తమ కుటుంబాల్లో సుఖశాంతు లు, సకల సౌభాగ్యాలు, ఆయు రారోగ్యాలు ప్రసాదించాలని గ ణనాథుడిని ప్రార్థించారు.. ప్రజలందరూసుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాల ని ప్రత్యేకంగా మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవా ల



సందర్భంగా మహిళలను, భ క్తులనుఒకచోటచేర్చిఆధ్యాత్మిక కార్యక్రమాన్ని నిర్వహించిన వై వై ఎస్ బి జి ఆర్ యూత్ స భ్యులను స్థానికులు అభినం దించారు. యువత ఆధ్వర్యంలో ఇలాంటి ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్ర మాలు నిర్వహించడం అభినం దనీయమని పలువురు పేర్కొ న్నారు. గణేష్ మండపంలో జరిగిన ఈ దీపారాధనకార్యక్రమంలోమహిళల భక్తి శ్రద్ధలు, భజనలు, మం గళహారతులతోపండుగవాతావరణంనెలకొంది. కార్యక్రమం అనంతరం భక్తులకు ప్రసాదం అందజేశారు.



# విశ్వేశ్వర స్వామి. శివాలయంలో అన్నదాన కార్యక్రమం

**కాలువశ్రీరాంపూర్ సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి)**

కాల్వశ్రీరాంపూర్ మండలంలోని మల్యాల గ్రామంలో .గల విశ్వేశ్వర. శివాలయంలో. గణపతి నవరాత్రి ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా. సోమవారం రోజున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి లంక సదయ్య. సర్పంచ్ బూసి సదాశివరెడ్డి. మాజీ సర్పంచ్ జక్కే రవీందర్. ఆలయ వైస్ చైర్మన్ బసవత్తుల జ్ఞానేంద్ర చారి. కమిటీ సభ్యులు మామిడి సదయ్య. పంది రవి .గడ్డం సందీప్ .పంజాల సురేష్ .తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత మన బాధ్యత సర్పంచ్ కవిత

**చిగురు మామిడి/సెప్టెంబర్ 21, ప్రజా జ్యోతి,**

చిగురుమామిడిమండలంలోని గాగిరెడ్డిపల్లి గ్రామంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని సర్పంచ్ సన్నిల్ల కవిత అధ్యక్షతన సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సన్నీళ్ల కవిత మాట్లాడుతూ మాట్లాడుతు పరిశుభ్రమైన గ్రామమే మన లక్ష్యం అనే సందేశంతో గ్రామంలో నిరంతరం పారిశుధ్య పనులు చేపడుతూ ఎప్పటికప్పుడు చెత్తను తొలగిస్తూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తున్నవారే పారిశుధ్య కార్మికుల పాత్ర చాల గొప్పదాని అన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఆరోగ్యకరంగా ఉంచడంలో పారిశుధ్య కార్మికుల సేవలు ఎంతో విలువైనవని అన్నారు. పారిశుధ్య కార్మికుల సేవలను గుర్తించి వారికి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నరేందర్ రెడ్డి,పాలకవర్గ సభ్యులు మంద శ్రీనివాస్,బొమ్మగాని వెంకటేశం గౌడ్,అన్నవేణి శ్రీనివాస్,మానస, మంజులా,రమ,పంచాయతీ కార్యదర్శి సంపత్ గ్రామస్తులు సంపత్ రెడ్డి,రాజయ్య, కొమురయ్య, గట్టు సంపత్ పారిశుధ్య కార్మికులు రాజేశం, సంబయ్య, సమ్మయ్య,రామవ్వ,మూతవ్వ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# సీఎం సభను విజయవంతం చేయండి

## - కాంగ్రెస్ శ్రేణులకు పిలుపు

- మండల అధ్యక్షులు మానుక సత్యం

**కోనరావుపేట,సెప్టెంబర్.21 (ప్రజాజ్యోతి)**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 30న రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో పర్యటించనున్న నేపథ్యంలో, సీఎం సభ సన్నాహక సమావేశాన్ని నిర్వహించనున్నట్లు కోనరావుపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు మానుక సత్యం తెలిపారు.

**సమావేశ వివరాలు:**

ఈరోజు 22 న (మంగళవారం)సమయం: ఉదయం 11:00 గంటలకువేదిక: కె-కన్వెన్షన్ హాల్, బైపాస్ రోడ్డు, సిరిసిల్లఈ సన్నాహక సమావేశానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు, ప్యాక్స్ చైర్మన్లు, డైరెక్టర్లు, గ్రామ సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ఆత్మ కమిటీ సభ్యులు, జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మండల కమిటీ సభ్యులు, అన్ని అనుబంధ విభాగాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హాజరు కావాలని మానుక సత్యం కోరారు. సీఎం పర్యటనను, బహిరంగ సభను ఘన విజయం చేయడానికి సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారూ.



# డీజే శబ్దం కంటే.. మనిషి ప్రాణం విలువైనది!

## - అధిక శబ్దంతో ప్రజల ఆరోగ్యానికి, ప్రాణాలకు ముప్పు
## - ఒక్క పూట ఆనందం కోసం.. కుటుంబాలకు తీరని విషాదం మిగల్చొద్దు
## - కోరుట్ల, కథలాపూర్, మేడిపల్లి మండలాల ప్రజలకు సీఐ లక్ష్మీనారాయణ హెచ్చరిక

**కోరుట్ల, సెప్టెంబర్ 21 ప్రజాజ్యోతి**

పండుగలు, శుభకార్యాలు, ఊరేగింపులు ఆనందంగా, ప్రశాంతంగా జరుపుకోవాలని, అయితే అధిక శబ్దంతో కూడిన డీజేలు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు కలిగించవద్దని కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ కే. లక్ష్మీనారాయణ ప్రజలకు సూచించారు. ఒక్క పూట వినోదం కోసం చేసే నిర్లక్ష్యం కారణంగా ప్రమాదాలు చోటుచేసుకుని కుటుంబాలకు తీరని విషాదం మిగిలే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు.వ్యాధులతో ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు ఒకవైపు ఉంటే.. నేటి రోజుల్లో అధిక శబ్దం, శబ్ద కాలుష్యం కారణంగా కూడా ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడే పరిస్థితులు కనిపిస్తున్నాయని సీఐ పేర్కొన్నారు. పండుగల సమయంలో డీజేలను పరిమితులకు మించి వినియోగించడం వల్ల శబ్ద కాలుష్యం పెరగడమే కాకుండా, వృద్ధులు, చిన్నారులు, అనారోగ్యంతో ఉన్నవారు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందన్నారు.

**- ఒక్క పూట ఆనందం.. ఒక కుటుంబానికి తీరని లోటు**

డీజేలు, అధిక శబ్దాల విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సీఐ లక్ష్మీనారాయణ సూచించారు. క్షణిక ఆనందం కోసం చేసే నిర్లక్ష్యం వల్ల అనుకోని ప్రమాదం జరిగితే ఒక కుటుంబానికి జీవితాంతం తీరని లోటు మిగిలే అవకాశం ఉందన్నారు.మన ఒక్క పూట ఆనందం కోసం.. ఒక కుటుంబానికి తీరని లోటు మిగల్చవద్దు. డీజేలకు దూరంగా ఉందాం.. మన ప్రాణాలు, మన కుటుంబం మనకు ముద్దు అని ఆయన ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

**- ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యం**

కోరుట్ల, కథలాపూర్, మేడిపల్లి ప్రాంతాల ప్రజలు పండుగలు, శుభకార్యాలు, ఊరేగింపులను ప్రశాంతంగా, ఇతరులకు ఇబ్బంది కలగకుండా నిర్వహించుకోవాలని సీఐ కోరారు. ప్రజల భద్రత, ప్రశాంత వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అధిక శబ్దం వల్ల ఇబ్బందులు ఎదుర్కొనే ప్రజలు, ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు, అనారోగ్యంతో ఉన్నవారు, విద్యార్థుల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించాలని సూచించారు. పండుగల ఆనందాన్ని అందరూ కలిసి పంచుకునేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.




**- డీజేలపై ప్రత్యేక నిఘా.. ఇతర ప్రాంతాల నుంచి తీసుకొచ్చినా చర్యలు**

కోరుట్ల, కథలాపూర్, మేడిపల్లి మండలాల్లో డీజేలపై పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఇతర మండలాలు, జిల్లాల నుంచి డీజేలను తీసుకొచ్చే అవకాశం ఉండటంతో సరిహద్దు ప్రాంతాలు, ప్రధాన రహదారులు, పండుగ ఊరేగింపు మార్గాలపై పోలీసుల ప్రత్యేక నిఘా కొనసాగుతోంది. కోరుట్ల సర్కిల్ పరిధిలో డీజేలకు పూర్తిగా నిషేధం ఉన్నందున, ఎక్కడి నుంచి డీజే తీసుకొచ్చినా అనుమతించేది లేదని సీఐ కే. లక్ష్మీనారాయణ స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించి డీజేలు ఏర్పాటు చేస్తే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి : కలెక్టర్ సత్యప్రసాద్

**జగిత్యాల టౌన్,సెప్టెంబర్21 ప్రజాజ్యోతి:**

ప్రజావాణి ద్వారా అందుతున్న ఫిర్యాదులపై సమగ్ర విచారణ జరిపి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు బిఎస్ లత, బి. రాజ గౌడ్, డిఆర్ఓ వై ప్రసాద్‌లతో కలిసి ప్రజల నుండి వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజల నుండి వచ్చే ప్రతి దరఖాస్తును బాధ్యతాయుతంగా తీసుకొని, పెండింగ్‌లో ఉంచకుండా నిర్ణీత సమయంలో పరిష్కరించాలని సూచించారు. ఈరోజు ప్రజావాణికి మొత్తం 57 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.




# ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకం

## - ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డా. పేట భాస్కర్





**కోరుట్ల, సెప్టెంబర్ 21 ప్రజాజ్యోతి**

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా కోరుట్ల పట్టణంలో ఆయన విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డా. పేట భాస్కర్ పాల్గొని బాపూజీకి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా డా. పేట భాస్కర్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ మచ్చలేని మహానాయకుడని, స్వాతంత్ర్య సమరం నుంచి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం వరకు ప్రజల కోసం నిరంతరం పోరాడిన మహనీయుడని అన్నారు. పదవుల కంటే ప్రజా ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇచ్చిన ఆయన జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.కొండా లక్ష్మణ్ బాపూజీ 1969 తెలంగాణ ఉద్యమ సమయంలో మంత్రి పదవిని సైతం వదులుకుని తెలంగాణ కోసం పోరాటం కొనసాగించారు. బడుగు, బలహీన వర్గాలు, చేనేత కార్మికుల సమస్యలపై ఆయన విశేషంగా కృషి చేశారు. తెలంగాణ ఉద్యమానికి తన నివాసమైన జలదృశ్యాన్ని వేదికగా అందించిన ఆయన పాత్ర తెలంగాణ సమాజం ఎప్పటికీ మర్చిపోదని అన్నారు.వర్ధంతి సందర్భంగా బాపూజీని స్మరించుకోవడం మాత్రమే కాకుండా, ఆయన ఆశయాలైన సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమం, తెలంగాణ అభివృద్ధి కోసం కృషి చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని డా. పేట భాస్కర్ పేర్కొన్నారు.తెలంగాణ ప్రభుత్వం కూడా చేనేత రంగంలో ఆయన సేవలను గుర్తిస్తూ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్‌లూమ్ టెక్నాలజీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టినట్లు గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి కులోన్నతి సంఘం జిల్లా అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, లక్ష్మణ్ బాపూజీ విగ్రహ కమిటీ అధ్యక్షులు ముల్క ప్రసాద్, పద్మశాలి సంఘం నేతలు గుడ్ల మనోహర్, ఆడెపు మధు, ప్రజా సంఘాల నాయకులు గుండేటి రవి, సుతారి రాములు, కుంచెం శంకర్, గుమ్మడి రమేష్ పసుల కృష్ణ ప్రసాద్, తిప్పిరి గంగాధర్ తో పాటు పలువురు నాయకులు, ప్రతినిధులు పాల్గొని బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# కోరుట్లలో వీధి కుక్కల స్వైర విహారం!



## - సెంట్రింగ్ కార్మికుడిపై కుక్కల గుంపు దాడి..
## - రెండు చేతులకు గాయాలు
## - పత్రికల్లో వరుస కథనాలు వచ్చినా స్పందన కరువు..
## - అధికారుల నిర్లక్ష్యంపై పట్టణవాసుల ఆగ్రహం
## - చిన్నారులు, వృద్ధులు బయటకు రావాలంటే భయం..
## - తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్





**కోరుట్ల, సెప్టెంబర్ 21, ప్రజాజ్యోతి**

కోరుట్ల పట్టణంలో వీధి కుక్కల బెడద రోజురోజుకూ పెరుగుతోంది. వీధుల్లో గుంపులుగా సంచరిస్తున్న కుక్కలు ప్రజలను భయ భ్రాంతులకు గురిచేస్తున్నాయి. తాజాగా రామ్‌నగర్‌లో సెంట్రింగ్ పని చేస్తున్న ఆరిఫ్ అనే కార్మికుడిపై వీధి కుక్కల గుంపు దాడి చేయడంతో పట్టణంలో ఆందోళన నెలకొంది. సోమవారం రామ్‌నగర్‌లో సెంట్రింగ్ పని చేస్తున్న ఆరిఫ్‌పై ఒక్కసారిగా వీధి కుక్కలు గుంపుగా దాడి చేశాయి. కుక్కల దాడిలో అతడి రెండు చేతులకు గాయాలయ్యాయి. అతడు కేకలు వేయడంతో సమీపంలోని స్థానికులు అప్రమత్తమై కర్రలతో కుక్కలను తరిమి, ఆరిఫ్‌ను రక్షించారు. స్థానికులు సకాలంలో స్పందించకపోయి ఉంటే పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారేదని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### - పట్టణమంతా కుక్కల గుంపులే..

కోరుట్ల పట్టణంలోని, జామే మస్జీద్ వెనుక ప్రాంతంలో, కల్లూరు రోడ్డు, ఝాన్సీ రోడ్డు, రహీంపూర్, బాబ్రీ చౌక్, హాజీపూర్, మోమిన్‌పూర్, గంగంపేట్, ఓల్డ్ బస్‌స్టాండ్ ప్రాంతం, టీచర్స్ క్లబ్ రోడ్డుతో పాటు పలు కాలనీలు, ప్రధాన రహదారులపై వీధి కుక్కలు గుంపులుగా సంచరిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. రాత్రి వేళల్లోనే కాకుండా పగటి సమయంలో కూడా కుక్కలు రోడ్లపై గుంపులుగా తిరుగుతూ వాహనదారులు, పాదచారులను వెంటాడు తున్నాయని వాపోతున్నారు. ద్విచక్ర వాహనాలపై వెళ్లే వారిని కుక్కలు వెంటపడటంతో ప్రమాదాలు జరిగే పరిస్థితులు నెలకొన్నాయని స్థానికులు పేర్కొంటున్నారు.





### - చిన్నారులు, వృద్ధుల్లో తీవ్ర భయాందోళన

వీధి కుక్కల బెడదతో చిన్నారులు, వృద్ధులు ఒంటరిగా బయటకు రావడానికి భయపడుతున్న పరిస్థితి నెలకొంది. పాఠశాలలకు వెళ్లే చిన్నారుల భద్రతపై తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. కొందరు తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలకు తీసుకెళ్లి, తిరిగి తీసుకురావాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెబుతున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో వాకింగ్‌కు వెళ్లే వృద్ధులు, మహిళలు సైతం కుక్కల గుంపులను చూసి వెనుదిరగాల్సి వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### - పత్రికల్లో ఎన్నో కథనాలు.. అయినా స్పందన ఏదీ?

కోరుట్లలో వీధి కుక్కల సమస్యపై ఇప్పటికే పలుమార్లు పత్రికల్లో కథనాలు ప్రచురితమైనప్పటికీ సంబంధిత మున్సిపల్ అధికారులు తగిన స్థాయిలో స్పందించకపోవడం దారుణమని పట్టణవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల భద్రతకు సంబంధించిన సమస్యపై ఎన్నిసార్లు వార్తలు వచ్చినా అధికారులు పట్టించుకోకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తమవుతోంది. సమస్య తీవ్రమయ్యే వరకు వేచి చూడకుండా ముందస్తు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.



### - మరో ప్రమాదం జరిగే వరకు వేచి చూడొద్దు!

తాజాగా ఆరిఫ్‌పై జరిగిన కుక్కల దాడి అధికారులకు మరో హెచ్చరికగా మారిందని స్థానికులు పేర్కొంటున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకముందే మున్సిపల్ అధికారులు స్పందించాలని కోరుతున్నారు. వీధి కుక్కల సంఖ్యను నియంత్రిం చేందుకు నిబంధనలకు అనుగుణంగా చర్యలు చేపట్టడంతో పాటు, కుక్కల బెడద అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పట్టణవాసులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజలు, ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు, మహిళలు భయపడకుండా రోడ్లపై తిరిగే పరిస్థితిని కల్పించాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులపై ఉందని వారు పేర్కొంటున్నారు.

### - ఇకనైనా అధికారులు మేల్కొనాలి

ఒక వ్యక్తిపై కుక్కల గుంపు దాడి చేసిన ఘటన జరిగిన తర్వాత కూడా అధికారులు నిర్లక్ష్యం వహిస్తే భవిష్యత్తులో మరిన్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి, వీధి కుక్కల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన, నిబంధనలకు అనుగుణమైన చర్యలు చేపట్టాలని కోరుట్ల పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనం నిర్వహించాలి

## - పోలీసుల సూచనలు పాటిస్తూ ఐక్యతతో ముందుకు సాగాలి

**మెట్ పల్లి, సెప్టెంబర్ 21,ప్రజా జ్యోతి:**

వేంపేట్ గ్రామంలో వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో వినాయక మండపాల నిర్వాహకులు, యూత్ అధ్యక్షులు, సభ్యులతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సర్పంచ్ గోరుమంతుల ప్రవీణ్ కుమార్ అధ్యక్షత వహించారు.సమావేశానికి మెట్‌పల్లి ఎస్సై కిరణ్ ముఖ్య అతిథిగా హాజరై నిమజ్జన సమయంలో తీసుకోవాల్సిన భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, యువత పాటించాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. ముఖ్యంగా డీజే వినియోగం, అధిక శబ్దం, శబ్ద కాలుష్యం వంటి అంశాలపై వివరించారు. పోలీసుల సూచనలు, నిబంధనలను పాటిస్తూ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించాలని కోరారు.ఈ సందర్భంగా సర్పంచ్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ వేంపేట్ గ్రామంలో వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని అందరూ కలిసి ఐక్యత, సోదరభావంతో విజయవంతం చేయాలని కోరారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తూ శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా సహకరించాలని సూచించారు.వినాయక మండపాల నిర్వాహకులు,



యూత్ అధ్యక్షులు మాట్లాడుతూ నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు గ్రామపంచాయతీ పాలకవర్గానికి, పోలీసులకు అన్ని విధాలా సహకరిస్తామని తెలిపారు.అనంతరం మెట్‌పల్లి ఎస్సై కిరణ్‌ను గ్రామపంచాయతీ పాలకవర్గం, వినాయక మండపాల నిర్వాహకులు, యూత్ ప్రతినిధులు శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సమావేశంలో ఉపసర్పంచ్ అల్లూరి సురేందర్ రెడ్డి, వార్డు సభ్యులు చంద్రాచారి దశకంఠ రాజు, జెల్ల శ్రీనివాస్ యాదవ్, నల్ల రాజశేఖర్ రెడ్డి, నలిమేల అంజిరెడ్డి, పాలకవర్గ సభ్యులు గోరుమంతుల రఘు, మారంపెల్లి లతరమేష్, బీర్కుల మౌనికమహేష్, మగ్గిడి శైలజరాముతో పాటు వివిధ వినాయక మండపాల నిర్వాహకులు, యూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# కోరుట్ల మున్సిపాలిటీలో దీర్ఘకాలిక సిబ్బందిపై సమీక్షకు డిమాండ్

## - బదిలీ నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలి

## - ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించిన బీజేపీ రాష్ట్ర నాయకుడు ఆకుల రంజిత్

**కోరుట్ల, సెప్టెంబర్ 21 ప్రజాజ్యోతి**

కోరుట్ల మున్సిపాలిటీలో కొంతమంది సిబ్బంది సంవత్సరాలుగా ఒకే చోట విధులు నిర్వహిస్తున్నారని, వారి సర్వీస్ కాలం, వర్తించే బదిలీ నిబంధనలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించి నిబంధనల ప్రకారం



చర్యలు చేపట్టాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు ఆకుల రంజిత్ కోరారు. ఈ మేరకు సోమవారం కోరుట్ల ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించారు. మున్సిపాలిటీలో కొంతమంది ఉద్యోగులు దీర్ఘకాలంగా ఒకే ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్నట్లు ప్రజల దృష్టికి వచ్చిందని ఆయన వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ఒకే స్థానంలో ఎక్కువ కాలం కొనసాగుతున్న సందర్భంలో సంబంధిత ప్రభుత్వ నిబంధనల ప్రకారం వారి సేవా కాలాన్ని సమీక్షించాల్సిన అవసరం ఉందని తెలిపారు.

**- సర్వీస్ కాలం, బదిలీ నిబంధనలపై పరిశీలన**




కోరుట్ల మున్సిపాలిటీలో సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వివరాలను పూర్తిస్థాయిలో పరిశీలించాలని ఆకుల రంజిత్ ఆర్డీవోను కోరారు. ఉద్యోగుల సర్వీస్ కాలం, వారు నిర్వహిస్తున్న విధుల స్వభావం, వారికి వర్తించే బదిలీ నిబంధనలను పరిగణనలోకి తీసుకుని, అవసరమైన చోట నిబంధనల ప్రకారం బదిలీలు చేపట్టేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

**- పారదర్శక పాలనకు చర్యలు తీసుకోవాలి**

ఈ అంశంపై సమగ్రంగా విచారణ జరిపి, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. విచారణ అనంతరం తీసుకున్న చర్యల వివరాలను ఫిర్యాదుదారునికి తెలియజేయాలని ఆర్డీవోను అభ్యర్థించారు.మున్సిపల్ పరిపాలనలో పారదర్శకత, నిబంధనల అమలు, ప్రజలకు మెరుగైన సేవలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆకుల రంజిత్ కోరారు.



# దుమాల శ్రీ చరణ్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జెడ్పిటిసి

**మేడిపల్లి: సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి**

ఇటీవల మృతి చెందిన దుమాల శ్రీ చరణ్ కుటుంబాన్ని మాజీ జడ్పీటీసీ కుందారపు జలంధర్ పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, వారి బాధలో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ చరణ్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు.

# విద్యార్థులకు లయన్స్ క్లబ్ చేయూత

**ఎండపల్లి, సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి**

రాజారాంపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎండపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం విద్యార్థులకు విద్యాసామగ్రి, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. తల్లిదండ్రుల ఆదరణ లేని ఐదుగురు విద్యార్థులకు ఐదు నోట్‌బుక్స్, బ్లూ, రెడ్ పెన్నుల ప్యాకెట్లను అందజేశారు. పాఠశాలలోని విద్యార్థులందరికీ బిస్కెట్లు పంపిణీ చేశారు. ఐదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన నలుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.500 చొప్పున నగదు బహుమతి అందజేస్తామని ప్రకటించారు.ఈ సందర్భంగా హెచ్‌ఎం దాశెట్టి రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులను ప్రోత్సహించేందుకు లయన్స్ క్లబ్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. క్లబ్ అధ్యక్షుడు వన్నెల అంజన్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల విద్యాభివృద్ధికి భవిష్యత్‌లోనూ సహకరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ముదిరాజ్ సేన ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ

**మెట్‌పల్లి, సెప్టెంబర్ 21,ప్రజా జ్యోతి:**

మెట్‌పల్లి పట్టణంలోని మఠంవాడలో ముదిరాజ్ యువసేన ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా వినాయక స్వామివారిని దర్శించుకున్న భక్తులకు నిర్వాహకులు అన్న ప్రసాదాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి 13వ వార్డు బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బోలుమల్ల వినయ్ కుమార్, 15వ వార్డు బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ తోట ప్రసాద్ పాల్గొని అన్న ప్రసాదాన్ని భక్తులకు వడ్డించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తి, సేవా కార్యక్రమాలు సమాజంలో సోదరభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ సేన సభ్యులు జక్కం శేఖర్, జక్కం శ్రీకాంత్, నేమూరి లవ కుమార్, పెద్దగొండ నరేష్, యామ స్వామి, యామ వినయ్, ఆడెపు చంద్రశేఖర్, బొల్లవేణి కృష్ణ, జక్కం రాజు, నేమూరి నరేందర్, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నిర్వాహకులు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.



# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి

మేడిపల్లి సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి

మండలం లోని కొండాపూర్ గ్రామంలో సోమవారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ,తెలంగాణ ఉద్యమకారుడు రాష్టం కోసం పదవిని త్యజించిన బాపూజీ చేనేత, బహుజన హక్కుల కోసం విశేష కృషి చేశారన్నారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 1969లో మంత్రి పదవికి రాజీనామా చేసి ఉద్యమానికి మద్దతు తెలిపారు. బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనారిటీలు, వెనుకబడిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడారని, ఆయన చేసిన త్యాగాలు, సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమం లో సంఘ అధ్యక్షులు అనుమల్ల విలాస్,గుండేటి గంగాధర్, అనుమల్ల బుచ్చన్న,డాక్టర్ కృష్ణ, కమలాకర్ లతో పాటు నాయకులు, సభ్యులు పాల్గొన్నారు..



# విషజ్వరాలపై అప్రమత్తంగా ఉండాలి,

## - గుల్లకోటలో ఉచిత వైద్య శిబిరం..

## రక్త పరీక్షలు, మందుల పంపిణీ

ఎండపల్లి, సెప్టెంబరు 21, ప్రజా జ్యోతి

మండలంలోని గుల్లకోట గ్రామ పంచాయతీ ఆవరణలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు ఉచితంగా రక్త పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మల్లేష్‌గౌడ్ పాల్గొని మాట్లాడుతూ దోమలు, మురుగునీటి కారణంగా విషజ్వరాలు వచ్చే అవకాశం ఉందని, ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనారోగ్య సమస్యలకు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి డబ్బులు వృథా చేసుకోవద్దని, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆరోగ్య సమస్యలు తీవ్రంగా ఉంటే అంబారిపేట పీహెచ్‌సీకి వెళ్లి చికిత్స పొందాలని సూచించారు.కార్యక్రమంలో ఎంఎల్ హెచ్ పి డాక్టర్ రక్షిత, ఎఎన్ఎం సునీత, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.,



# నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణ, ఆర్&ఆర్ పనులను వేగవంతం చేయాలి

## - రైతులకు తక్షణమే పరిహారం చెల్లించాలి:

## - వివిధ జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి






జగిత్యాల టౌన్,సెప్టెంబర్21(ప్రజాజ్యోతి):

రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, ఆర్&ఆర్ పనులను అత్యంత ప్రాధాన్యతతో వేగవంతం చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం మంత్రి పొన్నం ప్రభాకర్, సీఎస్ సంజయ్ జాజులతో కలిసి వివిధ జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జగిత్యాల ఐడీఓసీ నుంచి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇప్పటివరకు రూ.2,550 కోట్లు విడుదల చేసినా, నిధులు అధికారుల ఖాతాల్లోనే ఉండి రైతులకు అందకపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు. లబ్ధిదారులకు వెంటనే పరిహారం చెల్లించాలని, ఏవైనా సమస్యలుంటే హైదరాబాద్‌లోని భూసేకరణ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, అవార్డు జారీ చేసిన భూములకు మొదటి ప్రాధాన్యతగా పరిహారం ఇవ్వాలని, ప్రతి వారం భూసేకరణపై సమీక్ష జరపాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ.. కలికోట సూరమ్మ ప్రాజెక్టు బాధితులకు కేటాయించిన రూ.35.50 కోట్లలో ఇప్పటికే రూ.8 కోట్లు ఇచ్చామని, మిగిలిన రూ.27.50 కోట్లను మరో 10 రోజుల్లో చెల్లిస్తామని తెలిపారు. ఎల్లంపల్లి మెయిన్ కెనాల్ రూ.20 కోట్ల పనుల పీడీ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ బి.ఎస్.లత, ఆర్డీఓలు, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

# కొండ లక్ష్మణ్ బాపూజీ కి ఘన నివాళి

గొల్లపెల్లి,సెప్టెంబర్ 21 ప్రజాజ్యోతి



స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలను గొల్లపెల్లి మండలంలోని రంగదాముని పల్లెలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, కుల బాంధవులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన మంత్రి పదవినే తృణప్రాయంగా త్యాగం చేసిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. ఆయన చేసిన నిస్వార్థ సేవలకు గుర్తింపుగా రాష్ట్ర ప్రభుత్వం ఆయనను 'తెలంగాణ జాతిపిత'గా ప్రకటించి సముచితంగా గౌరవించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, వరంగల్ పట్టణంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన విమానాశ్రయానికి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు గుంటుకుల మహేందర్, ఉప సర్పంచ్ ఎనగందుల శ్రీనివాస్, నాయకులు పెద్దూరి తిరుపతి, జక్కుల మల్లేశం, భోగ ప్రశాంత్, రాపల్లి శ్రీహరి, మాటేటి రమణ, పతి, నడిమిట్ల రాజేశం, రాపల్లి కైలాసం, మాటేటి శ్రీను, నడిమెట్ల సత్తయ్య, పెద్దూరి ప్రభాకర్, పెద్దూరి శంకరయ్య, పెద్దూరి సంతోష్, నడిమెట్ల రవి, మాటేటి భీమరాజు, ఓల్లాల శివ, పెద్దూరి కుమారస్వామి తదితర కుల బాంధవులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి

రాయికల్, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి)

తెలంగాణ ఉద్యమ నేత, స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ మంత్రి కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని పురస్కరించుకొని రాయికల్‌లో పద్మశాలీలు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన పోరాటాన్ని, ప్రజాసేవకు అంకితమైన ఆయన జీవితాన్ని నాయకులు, ప్రజలు స్మరించుకున్నారు.ఈ సందర్భంగా పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు బోగ రాజేశం మాట్లాడుతూ తెలంగాణ ప్రజల హక్కుల కోసం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన కృషి చిరస్మరణీయమని వక్తలు పేర్కొన్నారు. తన రాజకీయ జీవితంలో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడిన ఆయన ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు బోగ రాజేశం,యువజన సంఘ అధ్యక్షులు సామల్ల సతీష్ అష్టమవాడ పెద్దలు, యువజన సంఘ కార్యవర్గం, చేనేత కార్మికులు, అభిమానులు తదితరులు పాల్గొని కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళులు అర్పించారు.



# తాటిపల్లిలో గణపతి వద్ద ఘనంగా హోమం, అన్నదాన కార్యక్రమం

## - హాజరైన BRS రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. జీవన్ రెడ్డి



**జగిత్యాల రూరల్,సెప్టెంబర్21 (ప్రజాజ్యోతి):** తాటిపల్లి గ్రామంలో బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా గణపతి మండపం వద్ద ప్రత్యేక హోమం మరియు భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దీ=నా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. జీవన్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరై, గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన హోమం, మహా అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామంలో భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. స్వామివారి కృపతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బజరంగ్ దళ్ ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

# గణనాథుడి సన్నిధిలో సేవా స్ఫూర్తి

## - ఆదర్శనగర్ యూత్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ

**ఎండపల్లి, సెప్టెంబరు 21, ప్రజా జ్యోతి** వినాయక నవరాత్రి ఉత్సవాలు మండలంలోని వివిధ ప్రాంతాల్లో భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. రాజారాంపల్లి ఆదర్శనగర్‌లో ఆదర్శ యూత్ ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద భక్తుల సందడి నెలకొంది. గణనాథుడిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా వినాయకుడికి ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించి అనంతరం భక్తులకు అన్న ప్రసాదాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో యువత, మహిళలు, చిన్నారులు, వృద్ధులు పాల్గొన్నారు.మండపం వద్ద భక్తుల జై గణేశ్ నామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. సాయంత్రం వేళ భక్తుల రాక పెరగడంతో మండపం పరిసరాల్లో పండుగ వాతావరణం కనిపించింది.వినాయక ఉత్సవాల సందర్భంగా ఆదర్శనగర్ యూత్ సభ్యులు చేపట్టిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది.



# ఘనంగా "పోషకాహార మాసోత్సవం" కార్యక్రమం

**రాయికల్, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి)** రాయికల్ పట్టణంలోని 10వ వార్డు అంగన్వాడీ కేంద్రంలో జాతీయ 'పోషకాహార మాసోత్సవం' కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తున్న పౌష్టికాహారాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. చిన్నారుల ఎత్తు, బరువులను క్రమం తప్పకుండా నమోదు చేయించుకోవాలని,మొదటి వెయ్యి రోజుల పోషణ పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు అత్యంత కీలకమని సూచించారు. పరిశుభ్రత పాటించడం, చేతులు శుభ్రంగా కడుక్కోవడం ద్వారా అనేక రోగాలను దూరం పెట్టవచ్చని తెలిపారు.ఆరేళ్ల లోపు చిన్నారులకు పోషకాహారం ప్రాధాన్యతను వివరించారు.అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వారందరితో ఆరోగ్య రక్షణ,పౌష్టికాహారం పై ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ 10వ వార్డు కౌన్సిలర్ మచ్చ గంగ లక్ష్మి, అడ్వకేట్ మచ్చ శేఖర్,యూత్ నాయకులు బాపూరపు రాజీవ్,హెల్త్ సూపర్వైజర్ ఉమారాణి,ఏఎన్ఎమ్ ఫాతిమా,అంగన్వాడి ఉపాధ్యాయులు పుష్పలత,ఉమారాణి, సిందూరి,వనిత,ఆశాలు విజయలక్ష్మి, సరిత,వసంత,ఆయా విజయలక్ష్మి,నాయకులు బాపురపు రాజీవ్, గర్భిణులు, బాలింతలు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.





# డాక్టర్ రఘు కుటుంబాన్ని పరామర్శించిన సీపీఐ, ఏఐటీయూసీ నేతలు

**మెట్‌పల్లి, సెప్టెంబర్ 21,ప్రజా జ్యోతి:** తెలంగాణ రక్షణ సేన కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ చిట్నేని రఘు మాతృమూర్తి పుష్పలత ఇటీవల మృతి చెందడంతో సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు సోమవారం మెట్‌పల్లిలోని డాక్టర్ రఘు నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా సీపీఐ జగిత్యాల జిల్లా కార్యదర్శి చెన్నా విశ్వనాథం, ఏఐటీయూసీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ఏశమేణి గణేష్ పుష్పలత చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఆమె మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు కాతా వినయ్, జంగా ధ్యావతి స్వామితో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రామాజీపేట్‌లో అంబేద్కర్ యువసేన ఆధ్వర్యంలో ఘనంగా అన్నదానం

## - అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి జీవన్‌రెడ్డి

**రాయికల్, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి)** రాయికల్ మండలంలోని రామాజీపేట్ గ్రామంలో అంబేద్కర్ యువసేన యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి తాటిపర్తి జీవన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన కార్యక్రమానికి భక్తులు, యువత, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అంబేద్కర్ యువసేన యూత్ సభ్యులు కార్యక్రమానికి హాజరైన భక్తులు, గ్రామస్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమం సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. సమాజ సేవా కార్యక్రమాల్లో యువత చురుకుగా పాల్గొనడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఐక్యత, సేవా స్ఫూర్తి మరింత బలపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువసేన యూత్ సభ్యులు, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామీణ వైద్యులకు ఘన సన్మానం

**రాయికల్, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి)**

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు నిరంతరం వైద్య సేవలు అందిస్తూ, కష్టకాలంలోనూ ప్రజలకు అండగా నిలిచిన వైద్యులను భూపతిపూర్ యువమిత్ర యూత్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.కరోనా మహమ్మారి, స్వైన్‌ఫ్లూ వంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజలు భయాందోళనలకు గురైన సమయంలోనూ గ్రామీణ ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించిన డాక్టర్ జలందర్, డాక్టర్ రాజేంద్రప్రసాద్, డాక్టర్ రాజేశం, డాక్టర్ రాము, డాక్టర్ మధులను యువమిత్ర యూత్ సభ్యులు శాలువాలతో ఘనంగా సత్కరించారు.అనంతరం ప్రతి వైద్యుడికి చెట్టు మొక్కను అందజేసి, వైద్య సేవలతో పాటు పర్యావరణ పరిరక్షణపై కూడా అవగాహన కల్పించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో నిరంతరం సేవలందిస్తున్న వైద్యులను గుర్తించి గౌరవించడం తమ బాధ్యతగా భావించి ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు యువమిత్ర యూత్ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజా ప్రతినిధులు,యువమిత్ర యూత్ సభ్యులు, వైద్యులు, స్థానికులు పాల్గొన్నారు.



## వైభవంగా గణేష్ ఉత్సవాలు: తాటిపెల్లిలో పూజలు నిర్వహించిన జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ బోగ శ్రావణి

**జగిత్యాల రూరల్ సెప్టెంబర్21(ప్రజాజ్యోతి):**

వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జగిత్యాల రూరల్ మండలం తాటిపెల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని బిజెపి జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ . బోగ శ్రావణి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ నాయకులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు మరియు యూత్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# వీరాపూర్ 4, 6వ వార్డుల సమస్యలు పరిష్కరించాలి

## - ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు గ్రామస్థుల వినతి






**రాయికల్ సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి)**

వీరాపూర్ గ్రామంలోని 4, 6వ వార్డుల్లో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆయా వార్డుల గ్రామస్థులు సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాలు సమర్పించారు.4వ వార్డులో సుమారు 45 మంది ఓటర్లు నివసిస్తున్న ప్రాంతంలో గత 15 ఏళ్లుగా పలు సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని గ్రామస్థులు తెలిపారు. సోమ ధర్మయ్య ఇంటి నుంచి జవ్వాజి శ్రీనివాస్ ఇంటి వరకు సీసీ రోడ్డు నిర్మించడంతో పాటు డ్రైనేజీ సౌకర్యం కల్పించాలని కోరారు. వర్షాకాలంలో మురుగునీరు వెళ్లే మార్గం లేక ఇళ్ల పరిసరాల్లో నీరు నిలిచిపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. అదేవిధంగా 6వ వార్డులోని ఆరోవాడ మహేంద్రనగర్ కాలనీలో మట్టి రోడ్డును సీసీ రోడ్డుగా అభివృద్ధి చేయాలని, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడంతో పాటు డ్రైనేజీ నిర్మించాలని కోరారు. ప్రధాన రహదారి నుంచి కాలనీలోని ఇళ్ల వరకు సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక వర్షపు నీరు, మురుగునీరు నిలిచిపోతున్నాయని పేర్కొన్నారు. రెండు వార్డుల్లోని సమస్యలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి సీసీ రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ సౌకర్యం వంటి మౌలిక వసతుల పనులను త్వరితగతిన చేపట్టేలా సంబంధిత అధికారులను ఆదేశించాలని గ్రామస్థులు కలెక్టర్‌ను కోరారు.కార్యక్రమంలో జవ్వాజి శ్రీనివాస్ గౌడ్, కనికరపు స్వామి, నీలి మల్లయ్య, సోమ రాములు, సోమ బుచ్చన్న, సోమ వరలక్ష్మి, సోమ రాజు, సోమ నవ్య తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక పోటీల్లో మెరిసిన బీర్‌పూర్ మండల విద్యార్థులు!

**బీర్ పూర్, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి):**



ప్రపంచ పర్యాటక దినోత్సవం (సెప్టెంబర్ 27) వేడుకలను పురస్కరించుకుని పీఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్ బీర్‌పూర్ పాఠశాలలో మండల స్థాయి పోటీలు సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. "పర్యాటకం యొక్క ప్రాముఖ్యత" అనే అంశంపై మండలంలోని 8, 9, 10 తరగతుల విద్యార్థులకు వ్యాస రచన, వక్తృత్వం, మరియు చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి ఎస్. నాగభూషణం, కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీనివాస్ రెడ్డి హాజరై పోటీలను ప్రారంభించారు. ఉపాధ్యాయులు పి. మోహిని, ప్రసన్న లక్ష్మి, ఎం. విఘ్నేష్, లక్ష్మి, నరసింహమూర్తి, గంగారాంల పర్యవేక్షణలో విద్యార్థులు పోటీలలో ఉత్సాహంగా పాల్గొని తమ సృజనాత్మకతను చాటుకున్నారు.పోటీల అనంతరం విజేతల వివరాలను ప్రకటించారు. వ్యాస రచనలో జెడ్పీహెచ్ఎస్ నర్సింలాపల్లి విద్యార్థినులు బి. రిష్విత ప్రథమ, ఎస్. నిక్షిప్త ద్వితీయ స్థానాలు కైవసం చేసుకోగా, జెడ్పీహెచ్ఎస్ తుంగూర్ విద్యార్థి ఎం. సాయి కీర్తన్ తృతీయ స్థానంలో నిలిచారు. వక్తృత్వ పోటీలలో జెడ్పీహెచ్ఎస్ తుంగూర్‌కు చెందిన జి. లిఖిత ప్రియ ప్రథమ బహుమతి, జెడ్పీహెచ్ఎస్ నర్సింలాపల్లికి చెందిన ఎం. తరుణి ద్వితీయ బహుమతి, జెడ్పీహెచ్ఎస్ తుంగూర్‌కు చెందిన పి. సమిత్మా తృతీయ బహుమతి గెలుచుకున్నారు. అదేవిధంగా చిత్రలేఖనం పోటీలలో పీఎంశ్రీ జెడ్పీహెచ్ఎస్ బీర్‌పూర్ విద్యార్థిని వి. వర్ష ప్రథమ బహుమతి సాధించగా, జెడ్పీహెచ్ఎస్ తుంగూర్‌కు చెందిన జి. వైష్ణవి ద్వితీయ, జెడ్పీహెచ్ఎస్ నర్సింలాపల్లికి చెందిన జి. నిషా తృతీయ స్థానాలను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ నాగభూషణం మరియు కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ఇలాంటి పోటీలు విద్యార్థుల్లో దాగున్న ప్రతిభను వెలికితీసేందుకు ఎంతగానో దోహదపడతాయని పేర్కొంటూ విజేతలకు మరియు వారికి మార్గదర్శకత్వం వహించిన గైడ్ టీచర్లకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# పోషకాహారంతోనే పిల్లల ఆరోగ్యకర ఎదుగుదల

### - చిన్నారుల శారీరక, మానసిక వికాసానికి సమతుల్య ఆహారం ఎంతో కీలకం- అంగన్వాడీ కేంద్రంలో పోషకాహారంపై అవగాహన కల్పించిన సూపర్వైజర్ భారతి

**కోరుట్ల, సెప్టెంబర్ 21 ప్రజాజ్యోతి**

సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా చిన్నారుల్లో శారీరక, మానసిక ఎదుగుదల మెరుగుపడటంతో పాటు పోషకాహార లోపాన్ని నివారించవచ్చని కోరుట్ల ఐసీడీఎస్ సూపర్వైజర్ భారతి అన్నారు. జాతీయ పోషక మహోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం కోరుట్ల పట్టణంలోని 14వ వార్డు రహ్మత్‌పురా-2 అంగన్వాడీ కేంద్రంలో పోషకాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ భారతి గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, కిశోర బాలికలకు సమతుల్య ఆహారం, పోషక విలువలు, ఆరోగ్య పరిరక్షణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. శరీరానికి అవసరమైన వివిధ రకాల పోషకాలు అందేలా రోజువారీ ఆహారంలో ఆకుకూరలు, కూరగాయలు, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, పాలు తదితర పోషక పదార్థాలను భాగం చేసుకోవాలని సూచించారు. చిన్నారుల ఎదుగుదల దశలో పోషకాహారం ఎంతో కీలకమని ఆమె తెలిపారు. సరైన పోషకాలు అందకపోతే శారీరక ఎదుగుదలతో పాటు మానసిక వికాసంపైనా ప్రభావం పడే అవకాశం ఉందని వివరించారు. క్యారెట్, బీట్‌రూట్, పప్పులు, పాలకూర, ఇతర ఆకుకూరలు, చిరుధాన్యాలు వంటి పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను పిల్లలకు అందించాలని సూచించారు. స్థానికంగా అందుబాటులో ఉండే పోషక పదార్థాలతోనే ఆరోగ్యకరమైన ఆహారాన్ని తయారు చేసుకోవచ్చని తెలిపారు. గర్భిణీలు, బాలింతలు తమ ఆరోగ్యంతో పాటు శిశువు ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పౌష్టికాహారం తీసుకోవాలని కోరారు. గర్భధారణ సమయంలో తల్లి తీసుకునే ఆహారం తల్లి ఆరోగ్యంతో పాటు శిశువు ఎదుగుదలపై ప్రభావం చూపుతుందని వివరించారు. బాలింతలు కూడా పోషకాహారం తీసుకోవడం ద్వారా తల్లీబిడ్డల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని అర్హులైన చిన్నారులు, గర్భిణీలు,



బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని సూపర్వైజర్ భారతి సూచించారు. పోషకాహార లోపాన్ని గుర్తించి నివారించేందుకు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. పిల్లల బరువు, ఎదుగుదల, ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనిస్తూ అవసరమైన సూచనలు, సలహాలను అంగన్వాడీ సిబ్బంది నుంచి తీసుకోవాలని తెలిపారు. ప్రతి కుటుంబంలో పోషకాహారంపై అవగాహన పెరగాల్సిన అవసరం ఉందని, చిన్నారులకు చిన్న వయసు నుంచే ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను అలవర్చాలని సూచించారు. జాతీయ పోషక మహోత్సవం ఉద్దేశాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు పోషకాహార ప్రాధాన్యతపై విస్తృత అవగాహన కల్పించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు చింత అరుణ, కల్వకోట ప్రేమలత, అంగన్వాడీ హెల్పర్లు చాంద్ సుల్తానా, షాకేరా బేగం, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# సిబ్బంది ఏరీ?.. గంటల తరబడి పడిగాపులు!

### - స్టాఫ్ నర్సులు లేక ఇబ్బంది..

### - ఒకే రోజు ఏకంగా 113 కు చేరిన ఓపి



**మల్లాపూర్: సెప్టెంబర్ 21. ప్రజాజ్యోతి**

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది కొరతతో కుదేలవుతోంది. నిత్యం వందకు పైగా రోగులు వస్తున్న ఈ ఆస్పత్రిలో వైద్య సేవలు అందించేందుకు కేవలం ఒక్క స్టాఫ్ నర్సు మాత్రమే ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాజాగా సోమవారం ఒక్కరోజే ఓపీ సంఖ్య 113కు చేరింది. అయినప్పటికీ ఉన్న ఒక్క నర్సే అన్ని పనులు చూసుకోవాల్సి రావడంతో ఆస్పత్రికి వచ్చిన రోగులు గంటల కొద్దీ పడిగాపులు కాయాల్సి వచ్చింది. సాధారణంగా ఈ పీహెచ్‌సీలో కనీసం ముగ్గురు స్టాఫ్ నర్సులు విధులు నిర్వహించాల్సి ఉండగా, ప్రస్తుతం ఆ భారం మొత్తం ఒక్కరిపైనే పడింది. దీంతో ఇంజెక్షన్లు, డ్రెస్సింగ్, గర్భిణులకు వైద్య పరీక్షలు, పిల్లలకు టీకాలు వేయడం వంటి సేవల్లో తీవ్ర జాప్యం జరుగుతోందని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి మల్లాపూర్ పీహెచ్‌సీలో అవసరమైన వైద్య సిబ్బందిని నియమించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



# మోహన్ రావుపేట్ లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహణ

**కోరుట్ల రూరల్, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి)**

కోట్ల మండలంలోని మోహన్ రావుపేట్ గ్రామంలో సోమవారం ఐలాపూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు దీకొండ రాజనర్సయ్య మరియు బొలిశెట్టి రాజేందర్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి సుమారు 40 మందిని కరీంనగర్ రేకుర్తి హాస్పిటల్ కి ఆపరేషన్ కు పంపించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సరికేల్లా మల్లారెడ్డి ,ఉప సర్పంచ్ జానావెంకటేష్ , పంచాయతీ కార్యదర్శి నర్సారెడ్డి,మాజీ సర్పంచ్ పూదరి నర్సయ్య ,జంగం శేఖర్ సరికల్లా సోంబాబు, రాజలింగం ,మల్లేశం, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# సౌదీలో రాజలింగంపేట గల్ఫ్ కార్మికుడు మృతి

**భీమారం , సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి):**

జగిత్యాల జిల్లా భీమారం మండలం రాజలింగంపేట గ్రామానికి చెందిన గల్ఫ్ కార్మికుడు సుంకపాక చిన్న గంగరాజం (గంగరాజం) సౌదీ అరేబియాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ నెల 13న తెల్లవారుజామున 4 గంటల సమయంలో విధులకు వెళుతుండగా మార్గమధ్యంలో ప్రమాదం జరగడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడి భార్య ఇటీవలే మృతి చెందడంతో కుటుంబంపై మరింత విషాదం నెలకొంది. ఆయనకు 18 ఏళ్ల కుమార్తె, 27 ఏళ్ల కుమారుడు ఉన్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోవడంతో కుటుంబ పోషణ కోసం గల్ఫ్‌కు వెళ్లిన గంగరాజం మృతి చెందడంతో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఆయన మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతదేహాన్ని ఈ నెల 21న స్వగ్రామానికి తీసుకురానున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రభుత్వం స్పందించి బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

